RNI-TEL/2014/56375

MANAPRAGATHI NEWS CHANNEL

జిల్లా ప్రగతి

# మన ప్రగతి

ప్రతి అక్షరం ప్రగతి కోసం

...తెలుగు జాతీయ దిన పత్రిక

విలేకరులు కావలెను
పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు
స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత
సంప్రదించండి :
మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్)
M.A., B.Ed.
సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool,

హైదరాబాద్ సంపుటి:11 సంచిక:295 బుధవారం 09 జూలై 2025 పేజీలు:13 వెల:5 సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

## ఢిల్లీలో సిఎం పలువురు కేంద్రమంత్రులతో భేటీ

- పలువురు కేంద్రమంత్రులతో భేటీ
- సరిపడా యూరియా విడుదల చేయాలని నడ్డాకు వినతి
- జహీరాబాద్ ఇండస్ట్రియల్ సిటీకి సహకరించాలని గోయల్‌కు అభ్యర్థన



మన ప్రగతి న్యూస్ న్యూఢిల్లీ,

న్యూఢిల్లీలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం రేవంత్ వరుసగా భేటీ- అయ్యారు. అందులోభాగంగా జెపి నడ్డా, పీయూష్ గోయల్‌లతో భేటీ అయా÷-యరు. తెలంగాణ రాష్ట్ర అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కేంద్ర ఎరువులు, రసాయనాల శాఖ మంత్రి జె.పి.నడ్డాకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర మంత్రిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం కలిశారు. వానా కాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్-జూన్ నెలల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గానూ కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని కేంద్ర మంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు రావడం.. సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని కోరారు. జులై నెలకు సంబంధించి 63 వేల మెట్రిక్ టన్నులు దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా, 97 వేల మెట్రిక్ టన్నుల విదేశాల నుంచి దిగుమతి చేసుకున్న యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే చేశారని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను తెలంగాణకు పెంచాలని సీఎం కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని... వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రితో సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి,

మిగతా 2వ పేజిలో..



## హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం

- నీట మునిగిన బ్యాంకుకు కాపలా
- బంగారం, నగదు దొంగల పాలుకాకుండా చర్యలు
- కుక్క అరుపుతో బతికిన పలువురు గ్రామస్థులు

మన ప్రగతి న్యూస్ సిమ్లా,

హిమాచల్‌లో కురుస్తోన్న భారీ వర్షాలతో మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది.

కాగా.. రుతుపవనాల రాకతో జూన్ 20 నుంచి కురుస్తున్న వర్షాలకు హిమాచల్‌లో 70 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. పలువురి ఆచూకీ గల్లంతయిందని రాష్ట్ర విపత్త నిర్వహణ విభాగం వెల్లడించింది. భారత వాతావరణ విభాగం రాష్ట్రంలోని పది జిల్లాలకు రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇదిలాఉంటే.. మండి జిల్లాలోని తునాగ్ ప్రాంతంలోని కోఆపరేటివ్ బ్యాంక్‌ను వరద నీరు ముంచెత్తిన సంగతి తెలిసిందే. అందులో ఉన్న బంగారం, నగదు ఏమైందో..? అని ఆందోళన వ్యక్తమవుతోంది. దాంట్లో ఉన్న బంగారు ఆభరణాలు, ఇతర విలువైన వస్తువులు కొట్టు-కొనిపోకుండా, దొంగల చేతిలో పడకుండా గ్రామస్థులు కాపలా కాస్తున్నారు. భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడుతుండటంతో హిమాచల్ ప్రదేశ్ ప్రజల జీవితం దుర్భరంగా మారింది. ఎంతోమంది అయినవాళ్లను కోల్పోయి అనాథలుగా మారిపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక కుక్క అరుపు.. 67 మంది ప్రాణాలను కాపాడింది. అక్కడి సియతి గ్రామంలో జూన్ 30న అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో పెద్ద కొండచరియ విరిగిపడింది. ఆ గ్రామస్థుడు ఒకరు మాట్లాడుతూ.. 'మా ఇంటి రెండోఅంతస్తులో ప్రతిరోజు ఓ శునకం నిద్ర పోతుంది. అయితే ఆరోజు ఉన్నట్టుండి అది విపరీతంగా అరవడం మొదలుపెట్టింది. మరోవైపు కుంభవృష్టి వర్షం కురుస్తోంది. ఆ అరుపుల శబ్దానికి నేను లేచి దాని దగ్గరకు వెళ్లాను. పైకి వెళ్లగా ఇంటిగోడకు పగుళ్లు కనిపించాయి. ఇంట్లోకి నీరు రావడం మొదలైంది. దాంతో వెంటనే కుక్కను కూడా కిందికి తీసుకెళ్లి, అందరినీ

మిగతా 2వ పేజిలో..

## అమరావతిలో అనుమతుల్లో జాప్యం లేదు

- వెంటనే నిర్మాణాలు చేపట్టాలి
- స్థల కేటాయింపు దారులకు సిఎం చంద్రబాబు ఆదేశం

మన ప్రగతి న్యూస్ అమరావతి,

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రైవేటు, ప్రభుత్వ సంస్థల నిర్మాణాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక సమీక్ష నిర్వహించారు. రాజధానిలో వ్యాపార సంస్థలు, విద్యా సంస్థలు, హోటళ్లు, కార్యాలయాలు, వివిధ ప్రాజెక్టుల కోసం కేటాయించిన స్థలాల్లో ప్రస్తుత పరిస్థితి ఎలా ఉందనే దానిపై చర్చించారు. ఈ సమీక్షకు ఆయా సంస్థల అధినేతలు, ప్రతినిధులు, అధికారులు హాజరయ్యారు. కాగా, ఎవరు ఏ సమయంలో తమ నిర్మాణాలు మొదలు పెడతారు, ఎప్పటికి పూర్తి చేస్తారనే అంశంలో నేరుగా ఆయా సంస్థల యజమానులతో సీఎం మాట్లాడారు. ఇప్పటి వరకు రాజధానిలో 72 సంస్థలకు 947 ఎకరాలను సీఆర్‌డీఏ కేటాయించింది. స్థలాలు పొందిన వారిలో స్కూళ్లు, బ్యాంకులు, యూనివర్సిటీలు, హోటళ్లు, హెల్త్ కేర్ సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మత సంస్థలు, ఐటీ-, టెక్ పార్కులు ఉన్నాయి. అనుమతుల విషయంలో ఎక్కడా జాప్యం ఉండదని, జాప్యం ఉంటే నేరుగా తనను సంప్రదించాలని సీఎం స్పష్టం చేశారు. రాజధానిలో స్థలాలు పొందిన వాళ్లు నిర్దేశించిన సమయంలో నిర్మాణాలు

మిగతా 2వ పేజిలో..

## కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

- అసెంబ్లీలో ఏ అంశమైనా చర్చిస్తాం
- కృష్ణా, గోదావరి జలాలపై చర్చకు సిద్ధమే
- అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టలేరు
- కెటిఆర్ విమర్శలపై భట్టి ప్రతి విమర్శలు
- మానుకోటలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ



మన ప్రగతి న్యూస్ మహబూబాబాద్, )

బిఆర్ఎస్ అధినేత కెసిఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ లెక్కలు తీసుకొని అసెంబ్లీకి వస్తే ఏ అంశమైనా చర్చించడానికి సిద్ధంగా ఉన్నామని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. కృష్ణా, గోదావరి బేసిన్ జలాలపై చర్చకు ఎప్పుడైనా సిద్ధమేనని సవాల్ విసిరారు. కాళేశ్వరం నిర్మించి పది ఎకరాలకు కూడా నీళ్లు ఇవ్వలేదని, అసత్యాలు మానకపోతే.. బిఆర్ఎస్ కు డిపాజిట్లు రావని అన్నారు. నోరుందికదా అని కెటిఆర్ ఏది పడితే అది మాట్లాడమేనా? అని భట్టి ప్రశ్నించారు. సిఎం రేవంత్ రెడ్డి ఒకరికి సవాల్ విసిరితే మరొకరు బయటకు వచ్చారని అన్నారు. మహబూబాబాద్‌లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ.. రూ. లక్ష రుణమాఫీ విషయంలో మాజీ సిఎం కెసిఆర్ రెండుసార్లు మోసం చేశారని మండిపడ్డారు. తొలిసారి రుణమాఫీ పూర్తి చేసేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారని విమర్శించారు. బిఆర్ఎస్ నేతలు పదేళ్లలో రూ.లక్ష కోట్లు- దోచుకున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం వాళ్ల సొత్తు అన్నట్లు- కేసీఆర్ కుటుంబం వ్యవహరిస్తోందని సీఎం రేవంత్ రెడ్డి సలహాదారు, మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. 'తెలంగాణలో సంక్షేమ పనులు అభివృద్ధిని చూడలేని గత పాలకులు అవాకులు చెవాకులు పేలుతున్నారు. పేదలు తినే ప్రతి బుక్కలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనబడుతుంది. గత పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు. 14వ తేదీన 40 లక్షల మందికి రేషన్ కార్డులు ఇస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వం కష్టపడి పని చేస్తుంది. ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త గర్వంగా గల్లా ఎగిరేసుకోవచ్చని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. మహబూబాబాద్ జిల్లాలో 'ప్రజాపాలన ప్రగతిబాట' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మున్సిపాలిటీ- కేంద్రంలో ప్రజాపాలన ప్రగతిబాట బహిరంగ సభలో

మిగతా 2వ పేజిలో..

## మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

- ఆరు గ్యారెంటీలు..420 హామీలో మోసం
- నీళ్లు ఆంధ్రాకు...నిధులు ఢిల్లీకి.. నియామకాలు సొంతవారికి
- ప్రెస్‌క్లబ్ వద్ద కెటిఆర్ బృందం హంగామా

మన ప్రగతి న్యూస్ హైదరాబాద్,

తెలంగాణ ఉద్యమం,పోరాటం నీళ్లు, నిధులు, నియామకాలకోసమే అన్నది అందరికీ తెలుసని, కాంగ్రెస్ కూడా ఇప్పుడు అదే అనుసరిస్తోందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ ఎద్దేవా చేశారు. నీళ్లేమో ఆంధ్రాకు, నిధులు రాహుల్‌కు, నియామకాలు కొందరు తాబేదార్లకు అప్పగించారని మండిపడ్డారు. మాట తప్పడం సీఎం రేవంత్‌రెడ్డికి అలవాటేనని కేటీఆర్ అన్నారు. రైతు సంక్షేమం తదితర అంశాలపై చర్చకు సిద్ధమంటూ ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరిన కేటీఆర్



మంగళవారం ఉదయం ప్రెస్‌క్లబ్ వద్దకు వచ్చారు. ఆయన వెంట మాజీమంత్రులు, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు భారీగా తరలి వచ్చారు. చర్చ కోసం ఓ కేచీలో

మిగతా 2వ పేజిలో..



## లింగాల గణపురంలో దారుణం..

ఇద్దరు భార్యల చేతిలో భర్త దారుణ హత్య.

2వ పేజిలో..

## రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

ఛత్తీస్‌గడ్ పర్యటనలో ఖర్గే వ్యాఖ్యలపై బిజెపి విమర్శలు

మన ప్రగతి న్యూస్ రాయ్‌పూర్,

ఛత్తీస్‌గఢ్‌లోని ఓ సభలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ప్రసంగిస్తూ.. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ పేర్లను తప్పుగా ఉచ్చరించారు. ఈ అంశంపై బీజేపీ నుంచి తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నారు. రాయ్‌పూర్‌లోని సైన్స్ గ్రౌండ్‌లో జరిగిన ప్రసంగానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఇందులో ఖర్గే రాష్ట్రపతిని 'ముర్మా జీ' అని ఉచ్చరించారు. అయితే.. ఆయన వెంటనే సరిదిద్దుకుని 'ముర్ము' అని పలికారు. కొన్ని సెకన్ల తర్వాత.. మళ్ళీ మాజీ రాష్ట్రపతి పేరును తప్పుగా ఉచ్చరించారు. 'కోవింద్' ను 'కోవిడ్' అని పలికారు. ఛత్తీస్‌గఢ్ అడవుల్లో పెద్ద ఎత్తున చెట్ల నరికివేత

మిగతా 2వ పేజిలో..

## రాష్ట్రపతి,మాజీ రాష్ట్రపతి పేర్లు తప్పుగా ఉచ్చారణ

**మొదటిపేజీ తరువాయి..** అంశంపై మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే ఈ తప్పు చేశారు. బీజేపీ, దాని పారిశ్రామిక మిత్రులు భూమిని లాక్కుంటున్నారని ఆయన ఆరోపించారు.'మన నీరు, అడవి, భూమిని కాపాడుకోవాలి. మనం ఐక్యంగా ఉండాలి. వారు (బీజేపీ) ((ద్రౌపది) ముర్మాను రాష్ట్రపతిగా, (రామ్ నాథ్) కోవిడ్ (కోవింద్)ను రాష్ట్రపతిగా చేశామని అంటున్నారు. కానీ మన వనరులను, మన అడవి, నీరు, భూమిని దొంగిలించడానికి ప్రయత్నిస్తున్నారు. నేడు, అదానీ, అంబానీ వంటి వ్యక్తులు దానిని స్వాధీనం చేసుకుంటున్నారని ఖర్గే వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చీఫ్ పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఆయన చేసిన తప్పును మహిళా, దళిత, గిరిజన వ్యతిరేకి అని అభివర్ణించింది. బీజేపీ అధికార ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధ్యక్షురాలు ద్రౌపది ముర్ముపై అభ్యంతరకరమైన పదాలను ఉపయోగించారు. మొత్తం గిరిజన సమాజం దీనిని ఖండిస్తోంది. మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ ను ఉద్దేశించి కూడా ఆయన కోవిడ్ లాంటి పదాలను ఉపయోగించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ముర్మా జీ అని, కోవింద్ జీని కోవిడ్ జీ అని పిలవడం కాంగ్రెస్‌కు ఎస్సీ, ఎస్టీ వర్గాల పట్ల తీవ్ర ద్వేషాన్ని తెలియజేస్తుందని అన్నారు.

## లింగాల గణపురంలో దారుణం..

### ఇద్దరు భార్యల చేతిలో భర్త దారుణ హత్య..

మన ప్రగతి న్యూస్/లింగాల గణపురం:

లింగాల గణపురం మండలంలోని ఈనే బావి గ్రామ శివారు పిట్టలను గూడెంలో దారుణం జరిగింది. ఇద్దరు భార్యలు కలిసి భర్తను హత్య చేశారు. మండలంలోని ఈయన బావి గ్రామ శివారు పెట్ట లను గూడెం చెందిన కాల్వ కన కయ్య( 30), వీరికి ఇద్దరు భార్యలు ఉన్నారు. కనకయ్య మద్యానికి బానిసై తరచూ తన ఇద్దరు భార్య లను వేధిస్తుండేవాడు. ఈ క్రమంలో మే 18 న నల్లగొండ జిల్లాలోని ఓ తోటలో రెండో భార్య శిరీష తల్లి జున్ను వాయు ని తాగిన మైకంలో హత్య చేశాడు. అప్పటినుంచి పరారీలో ఉన్నాడు. అప్పుడప్పుడు గ్రామానికి వస్తూ.. భార్యలను గ్రామ స్తులను బెదిరిస్తూ ఉండేవారు. సోమవారం రాత్రి గ్రామానికి వచ్చిన కనకయ్య భార్యలతో గొడవ పడ్డారు. వారిని గొడ్డలితో బెదిరిం చాడు దీంతో ఎదురు తిరిగిన ఇద్దరు భార్యలు అదే గొడ్డలితో కనకయ్య ను నరికి చంపారు. అనంతరం దేవాదుల కాలువలో శవాన్ని పడేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలంలోనికి చేరుకొని పరిశీలించి, నిందితులను అదుపులోకి తీసు కొని ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలి..

### ఎమ్మెల్యే రేవూరి..





మన ప్రగతి న్యూస్/ నడికూడ:

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేయాలని పర కాల శాసన సభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం నడి కూడ మండల కేంద్రంలోని ఎంపీ డీవో కార్యాలయంలో మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై అధికారులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ముందుగా.. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం గ్రామాల వారిగా ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై అధికారులు, ఇందిరమ్మ కమిటీ కలిసి సమీక్షించారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలనే లక్ష్యం తో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నా రు. అర్హులైన ప్రతి పేదవారికి ప్రాధాన్యత క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను దశలవారీగా మంజూరు చేస్తామని అన్నారు. మంజూరైన లబ్ధిదారులు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే అదనంగా ఆ గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామన్నారు. ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న వారికి దశల వారీగా బిల్లులను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంద జేస్తుందని అన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించుకోవా లని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో పేదింటి వాడి సొంత కల నెరవేరుతుందని, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, మహిళా సంఘాల ద్వారా రుణాలు తీసుకో వచ్చని అన్నారు. ఈ కార్యక్రమం లో తహాసిల్దార్ రవీందర్ రెడ్డి,ఎంపీ డీవో గజ్జల విమల, నడికూడ స్పెషల్ ఆఫీసర్ నవీన్ కుమార్, ఏఎంసీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, ప్రధాన కార్య దర్శి కుడ్ల మలహాల్ రావు, పర్నెం మల్లారెడ్డి, పెద్దబోయిన రవీందర్ యాదవ్, సంబంధిత అధికారులు, ఇంది రమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మనసున్న మహారాజు పూర్ణ చారి..



మన ప్రగతి న్యూస్/పరకాల:

శాయంపేట మండలం నేరేడుపల్లి గ్రామానికి చెందిన నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన స్వర్గం రాజు ఇటీ వలే ఆకస్మాత్తుగా మృతి చెందగా..వారి కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పో యింది. మృతుడికి ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకునేందుకు పరకాల మున్సిపాలిటీ 9 వ వార్డు మాజీ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణా చారి మంగళవారం బాధిత ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి 50 కిలోల బియ్యం, నిత్యవసర సరుకులు, తగినంత ఆర్థిక సహాయం అందచేసి, మానవత్వం చాటుకున్నారు.

# ఢిల్లీలో సిఎం పలువురు కేంద్రమంత్రులతో భేటీ

➤ **మొదటి పేజి తరువాయి**

ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ కార్‌దర్శి రఘునందన్‌రావు, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ తదితరులు పాల్గొన్నారు. అఅలాగే కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి సహాయ, సహకారాలు అందించాలని ఆయనకు సీఎం వినతి పత్రం అందజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలోని జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ– అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందులోభాగంగా జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ ఆమోదించిన రూ. 596. 61 కోట్లను త్వరగా విడుదల చేయాలని కేంద్ర మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్ తదితర మౌలిక సదుపాయాలకు ఆర్థిక సహాయం అందించాలని అడిగారు. హైదరాబాద్ – వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని ఈ సందర్భంగా సీఎం రేవంత్ అభ్యర్థించారు. హైదరాబాద్ – బెంగళూరు ఏరో డిఫెన్స్ కారిడార్ మంజూరు చేయాలని కోరారు. అలాగే హైదరాబాద్ – విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫిజిబిలిటీని అధ్యయనం చేస్తున్నట్లు కేంద్ర మంత్రి దృష్టికి ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. ఆదిభట్లలో అత్యుత్తమ మౌలిక సదుపాయాలతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు– చేసిందని.. ఈ నేపథ్యంలో హైదరాబాద్ – బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో–డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తామని.. వాటికి సైతం మోదీ ప్రభుత్వం మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పీయుష్ గోయెల్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## కెటిఆర్ లెక్కలకు సమాధానం ఉంది

**మొదటిపేజీ తరువాయి..** మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'డ్వాక్రా మహిళలకు 25 వేల కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలు అందజేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది. మహబూబాబాద్ నగరంలో మహిళ శక్తి భవనాన్ని ఏర్పాటు– చేస్తున్నాం. మహిళల కోసం 500 రూపాయలకు గ్యాస్ ఇస్తున్నాం. మహిళల సంక్షేమం ఇందిరమ్మ రాజ్య లక్ష్యం. ఆడబిడ్డలు సంతోషంగా ఉంటే ఆ ఇళ్ళు, ఊరు బాగుంటు–ంది. పేదలు కరెంట్ బిల్లులు కట్టలేదని విద్యుత్ సరఫరా నిలిపివేసిన చరిత్ర గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. మా ప్రభుత్వం అదే పేదలకు ఉచిత విద్యుత్ ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయి. కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నాయి. గత పాలకుల కుటుంబాలు కోటీశ్వరులు అయ్యారు తప్ప.. పేదల బతుకులు బాగుపడలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలు గుర్తు పెట్టుకోవాలి. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# మాట తప్పడం రేవంత్‌కు అలవాటే

**మొదటిపేజీ తరువాయి..** సిఎం కోసం అంటూ ఖాళీగా పెట్టారు. ఈ సందర్భంగా కెటిఆర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ అరాచక పాలనలో రైతులు ఇబ్బంది పడుతున్నారు. దాదాపు 600 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలు అంటూ ప్రజలను మోసం చేశారు. బేసిన్ల నాలెడ్జ్, బేసిక్ నాలెడ్జ్ లేని సీఎం చర్చకు రావాలి. బహిరంగ చర్చకు రేవంత్‌రెడ్డి సవాలు విసిరితే మేం వచ్చాం. సవాలు విసిరిన సీఎం ఇక్కడకు ఎందుకు రాలేదు? సీఎం రాకపోతే మంత్రులైనా వస్తారని భావించాం. బహిరంగచర్చకు రావాలని సీఎంకు మరోసారి చెబుతున్నాం. కొత్త తేదీ, ప్రదేశం రేవంత్‌రెడ్డి చెబితే మేం తప్పకుండా వస్తాం. అసెంబ్లీలో చర్చించేందుకు కూడా మేం సిద్ధంగా ఉన్నాం. మైకులు కట్ చేయకుండా.. పూర్తిగా మాట్లాడే అవకాశం ఇస్తే అసెంబ్లీలో కూడా చర్చకు సిద్ధం అని కేటీఆర్ అన్నారు. 18 నెలలుగా రైతులను మోసం చేశారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా నిలబెట్టుకోకుండా రంకెలేస్తున్నారని మండిపడ్డారు. రేవంత్‌కు రచ్చ చేయడం తప్ప.. చర్చ చేయడం రాదని ఎద్దేవా చేశారు. రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తే ఆయన చర్చకు రాలేదని, రేవంత్ మాట తప్పుతారని తెలిసినా సవాల్‌ను స్వీకరించామని కేటీఆర్ అన్నారు. తెలంగాణ నిధులు ఢిల్లీకి పోతున్నాయని, రైతులపై సీఎం రేవంత్ రెడ్డికి గౌరవం లేదని ఆరోపించారు. సీఎం ఢిల్లీకి ఎందుకు వెళ్లారని అడిగితే ఎరువుల బస్తాల కోసమని చెబుతున్నారని కేటీఆర్ తెలిపారు. ఎవరికి బస్తాలు మోస్తున్నారో తెలియంది కాదని అన్నారు. రైతుబంధు అందరికీ ఇచ్చేశామని చెప్పుకుంటున్నారని, కొడంగల్‌లో ఎంతమంది రైతులకు రైతుబంధు పడలేదో జాబితా సిద్ధంగా ఉందని చెప్పారు. రైతుల మరణాల జాబితా కూడా తీసుకొచ్చామని, ఆనాటి ఎమర్జెన్సీ పరిస్థితి ఇప్పుడు తెలంగాణలో కనిపిస్తోందని విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యమంటే సంక్షేమ పాలన అందిస్తారని అనుకున్నామని అన్నారు. కానీ పోలీస్ పాలన నడుస్తోందన్నారు. గురుకులాల్లో విద్యార్థులు మరణిస్తున్నా పట్టింపు లేదన్నారు. చర్చ కోసం రేవంత్ ఇంటికి రమ్మన్నా వెళ్తామని చెప్పారు. రేవంత్ స్థాయికి కేసీఆర్ అవసరం లేదని, తాము చాలని అన్నారు. కాంగ్రెస్ నేతలకు నిజాయితీ ఉంటే చర్చకు రావాలని, లేదంటే క్షమాపణ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాసి కేసీఆర్‌కు క్షమాపణ చెప్పాలన్నారు. కేటీఆర్‌తో చర్చకు వచ్చే సత్తా లేనప్పుడు.. రేవంత్ రెడ్డి మరోసారి సవాల్ చేయొద్దని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళింది యూరియా బస్తాల కోసం కాదని, ఏ బస్తాలు మోసి రేవంత్ ముఖ్యమంత్రి పదవిని కాపాడుకుంటున్నారో అందరికీ తెలుసని అన్నారు. రేవంత్ హయాంలో నీళ్ళు ఆంధ్రకు.. నిధులు ఢిల్లీకి.. నియామకాలు రేవంత్ తొత్తులకు దక్కుతున్నాయని అన్నారు. గురువు చంద్రబాబు కోసం తెలంగాణ నీళ్ళను ఆంధ్రకు పంపుతున్నారని ఆరోపించారు.రేవంత్ మోసాలు చేసి నాలుగు రోజులు తప్పించుకోవచ్చని, కానీ ప్రజలు క్షమించరని కేటీఆర్ అన్నారు. సవాల్ విసిరి మాట తప్పడం సీఎం రేవంత్ రెడ్డికి అలవాటని ఆరోపించారు. 2018లో కొండగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటానని చెప్పి, ఆ తర్వాత మాట తప్పాడని గుర్తుచేశారు. అందకుముందు తెలంగాణ భవన్ వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు.కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుపై ఈ ప్రభుత్వాన్ని 18 నెలలుగా నిలదీస్తున్నామని కేటీఆర్ అన్నారు. అభివృద్ధిపై చర్చకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డిని ఎన్నో సార్లు ఆహ్వానించాం. అసెంబ్లీలో కాదంటే.. ప్రెస్‌క్లబ్‌లోనైనా చర్చకు రావాలని చెప్పా. రుణమాఫీ, రైతు బోనస్ వంటి అంశాలపై చర్చకు రావాలని ఆహ్వానించా. సీఎం రేవంత్‌రెడ్డి దిల్లీలో ఉన్నారని తెలిసింది... సీఎం రాకుంటే మంత్రులైనా రావాలి. సీఎం ఇవాళ హాజరుకాకుంటే.. మరో రోజు చర్చకైనా మేం సిద్ధం. సీఎం రేవంత్‌రెడ్డికి వీలైన తేదీ, ప్రదేశం చెప్పాలని అడుగుతున్నాం. అసెంబ్లీలో మైక్ కట్ చేయకుండా మాట్లాడిస్తామని హామీ ఇస్తే.. అసెంబ్లీలో కూడా సిద్ధం. ఈ ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. రేవంత్‌రెడ్డి తప్పుకొంటే.. అభివృద్ధి అంటే ఏంటో కేసీఆర్ చేసి చూపిస్తారని కేటీఆర్ అన్నారు. మీడియాతో మాట్లాడిన తర్వాత పార్టీ నేతలతో కలిసి సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌కు బయల్దేరారు.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం

హైదరాబాద్, అమెరికాలోని గ్రీన్‌కౌంటీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్‌కు చెందిన ఒకే కుటుంబంలోని నలుగురు సజీవ దహనమయ్యారు. విహారయాత్రలో భాగంగా తమ కుటుంబ సభ్యుల దగ్గరికి వెళ్లి తిరిగివస్తున్న క్రమంలో రాంగ్ రూట్‌లో వచ్చిన ట్రక్కు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది. కారులో మంటలు చెలరేగడంతో దంపతులు, వారి ఇద్దరు పిల్లలు దుర్మరణం చెందారు. మృతులు హైదరాబాద్‌లోని తిరుమలగిరికి చెందినవారుగా గుర్తించారు. స్థానిక జూపిటర్ కాలనీకి చెందిన బెజిగం శ్రీవెంకట్(40), కొంపల్లి మున్సిపాలిటీ పరిధి ఎన్‌సీఎల్ నార్త్ ఎవెన్యూకు చెందిన చొల్లేటి తేజస్విని(36)కి 2013లో వివాహమైంది. ఇద్దరూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు. వీరికి సిద్ధా(9), మృదా(7) అనే ఇద్దరు పిల్లలున్నారు. మూడున్నరేళ్ల కిందట శ్రీవెంకట్ ఉద్యోగరీత్యా అమెరికాలోని డాలస్ వెళ్లారు. ఇటీవల సెలవులు రావడంతో శ్రీవెంకట్ కుటుంబం అట్లాంటా వెళ్లింది. ఆదివారం తెల్లవారుజామున శ్రీవెంకట్, తేజస్వినిలు తమ పిల్లలతో కలిసి కారులో డాలస్‌కు తిరుగు ప్రయాణమయ్యారు. గ్రీన్‌కౌంటీ– వద్దకు రాగానే ప్రమాదం జరిగింది. రాంగ్ రూట్‌లో దూసుకొచ్చిన మినీ ట్రక్కు వెంకట్ కారును ఢీకొంది. కారులో మంటలు చెలరేగడంతో మృతదేహాలు బూడిదైనట్లు బంధువులు తెలిపారు. ప్రమాద స్థలంలో శ్రీవెంకట్ కుమారుడు సిద్ధార్థ పాఠశాల ఐడీ కార్డు లభ్యమైంది. దీని ఆధారంగా పాఠశాలకు వెళ్లి ఆరా తీయగా శ్రీవెంకట్ చిరునామా దొరికింది. ఆయన నివాసానికి వెళ్లగా తాళం వేసి ఉంది. నలుగురూ అట్లాంటాలోని దీపిక ఇంటికి వెళ్లినట్లు– తెలుసుకుని ఆమెకు సమాచారం ఇచ్చారు. ప్రమాద స్థలంలో సిద్ధార్థ మృతదేహంలో కొంత భాగం లభ్యమైంది. పోలీసులు డీఎన్ఏ నమూనాలు సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపారు.

## అమరావతిలో అనుమతుల్లో జాప్యం లేదు

మొదలు పెట్టి పూర్తి చేయాల్సిందేనని సీఎం తేల్చి చెప్పారు. ఏ సందర్భంలోనూ, ఏ కారణంతోనూ జాప్యాన్ని అంగీకరించేది లేదని సీఎం స్పష్టం చేశారు. కాగా, నెలలో నిర్మాణాలు ప్రారంభిస్తామని 3 సంస్థలు, రెండు నెలల్లో పనులు ప్రారంభిస్తామని 15 సంస్థలు, 5 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 13 సంస్థలు, 6 నెలల్లో నిర్మాణాలు ప్రారంభిస్తామని 17 సంస్థల ప్రతినిధులు చెప్పారు. దీంతో ప్రతి కంపెనీ, సంస్థ ప్రతినిధుల నుంచి ప్రణాళిక తెలుసుకుని, స్పష్టమైన హామీని ప్రభుత్వం తీసుకుంటోంది.

## హిమాచల్‌లో వరదలతో అతలాకుతలం



నిద్ర లేపాను. ఇంటి చుట్టుపక్కల వాళ్ల ఇళ్లకు వెళ్లి వారిని కూడా లేపి, సురక్షిత ప్రాంతానికి వెళ్లమని చెప్పాను. అలా దూరంగా వెళ్లామో, లేదో.. మా గ్రామంపై కొండచరియ విరిగిపడింది. పదుల సంఖ్యలో ఇళ్లు దానికింద నేలమట్టం అయ్యాయి. ఒక నాలుగైదు ఇళ్లు మాత్రం దెబ్బతినకుండా కనిపించాయని ఆయన వెల్లడించారు. ఇళ్లు ధ్వంసం కావడంతో గ్రామస్థులంతా తియంబాలా గ్రామంలోని నైనాదేవి ఆలయంలో ఆశ్రయం పొందుతున్నారు. సర్వం కోల్పోవడంతో అంతా నిరాశలో మునిగిపోయారు. కొందరు హైబీపీతో బాధ పడుతున్నారు.

మన ప్రగతి RNI-TEL/2014/56375 తెలుగు జాతీయ దిన పత్రిక

బుధవారం 09 జూలై 2025

## కులాంతర వివాహం ఇరు పెద్దల సమక్షంలో



మన ప్రగతి న్యూస్/మేడిపల్లి:
జగిత్యాల జిల్లా, మేడిపల్లి మండల కేంద్రంలో కులాంతర వివాహం జరిపిన ఎమ్మార్పీఎస్ నాయకులు.సామాజిక వివాహం యొక్క లక్ష్యాన్ని వారికి వివరించి కులాంతర సమాజం యొక్క సమసమాజ ఆలోచనలు వైపు వారిని చైతన్యపరిచే రాబోవు రోజుల్లో కులమతాలకతీతంగా మానవత్వం అనే ప్రాతిపదికన మనం మనుషులం మాత్రమే అన్న రీతిన ముందుకు వెళ్లాలని ఉమ్మడి మేడిపల్లి మండలానికి చెందిన వివేక్ మరియు రాణి కులాంతర సమాజం వైపు పెంచాలని తమ జీవితాన్ని జీవనాన్ని అభివృద్ధివైపు నడిపిస్తూ తమ యొక్క అభివృద్ధి కుల వాదులకు చెంపపెట్టులా ఉండాలని ఆ యొక్క గమ్యం వైపు ప్రయాణించాలని తెలియజేస్తూ కులంతర వివాహం జరిపారు.ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల మాజీ ఎంపీపీ మకిలి ఇజ్రాయిల్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఉమ్మడి మేడిపల్లి మండల అధ్యక్షుడు బంగారు దీపక్ ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ధోనిపాల శంకర్, లింగంపల్లి గంగరాజ%శీ%, తిరుపతి రెడ్డి,పింజిరి రాజేశం మరి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించడం జరిగింది.

## ఘనంగా ఎమ్మెల్యే జారే జన్మదిన వేడుకలు



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి
ములకలపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు మరియు గాడి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు ములకలపల్లి మండల వ్యాప్తంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు 20 గ్రామ పంచాయతీల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాండ్ర ప్రభాకర్ రావు గాడి తిరుపతిరెడ్డి పాలకుర్తి సుమిత్ కారం సుధీర్ పర్షక ప్రసాద్ శనగపాటి రవి దుగ్గి సంపత్ నల్లి రాము కొండ్రు భాస్కర్ సురభి రాజేష్ మిర్యాల అవినాష్ మేకల రాజేష్ శనగపాటి అంజి కొప్పుల రాంబాబు సురభి రాజేష్ ఖాదర్ బుగ్గారపు బుజ్జన్న.అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు అదేవిధంగా మొదటగా ఎమ్మెల్యే గా వైఎస్ఆర్ జయంతి వేడుకలు అభిమానుల ఘనంగా జరుపుకున్నారు

## మహిళలు సైతం ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలి

- ఉద్యాన శాఖ అధికారి కోపిరు లావణ్య



మనప్రగతి న్యూస్ /మంగపేట:
మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన ఉద్యాన పంటలపై రైతు అవగాహన సదస్సుకు స్థానిక ఆర్టికల్చర్ అధికారి కోపిల లావణ్య హాజరై మాట్లాడుతూ మహిళల సైతం ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలన్నారు. ఇంటి పెరటలలో తమ కుటుంబానికి సరిపోను కూరగాయలైనా స్వతహాగా పండించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యాన పంటల పై భారీగా రాయితీలు ఇస్తున్నందున సాంప్రదాయ పంటలను పక్కనపెట్టి ఉద్యాన పంటలు సాగు చేసి రైతులు ఆర్థికంగా లాభపడాలని సూచించారు.మండలంలో కొందరు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్నారని వారు ముమ్మందు రోజుల్లో మంచి లాభాలను గడిస్తారన్నారు. మిగతా వారు సైతం ఆ దిశగా పయనించి అధిక శ్రమతో పాటు పెట్టుబడిని సైతం తగ్గించుకోవాలన్నారు. సమావేశానికి హాజరైన మహిళలు సైతం తమ కుటుంబంలో చర్చ జరిపి ఉద్యాన పంటల సాగుకు కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో కే ఎన్ బయోసెన్స్ కంపెనీ స్థానిక ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కటుకూరి సాంబశివరావు, అగ్రికల్చర్ విస్తరణ అధికారి ఆక మహేష్ ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్న రైతులు ఆసక్తి గల మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## విలువైన మోటార్ సైకిల్ దొంగతనాలకు
# పాల్పడుచున్న దొంగ అరెస్టు

- 05మోటార్ సైకిల్లు స్వాధీనము

మన ప్రగతి న్యూస్ నల్గొండ జిల్లా ప్రతినిధి
గత కొంత కాలం నుండి నల్లగొండ టౌన్, హాలియా, మిర్యాలగూడ, వాడపల్లి ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థున్ని అరెస్టు చేసి అతని వద్ద నుండి రూ.5 లక్షల విలువైన (5) మోటార్ సైకిళ్ళు స్వాధీనము చేసుకొనైనది.



### నేరస్థుని వివరాలు

కొండేటి సంతోష్ కుమార్ %o/శీ% సైదులు, వయస్సు.19 సంవత్సరములు, కులము. ఎస్సీ(మాధిగ), వృత్తి.కూలి ఆర్ ఓ బొక్కముంతలపాడు గ్రామము, నిడమనూరు మండలము, నల్గొండ జిల్లా నేరస్తులు నేరం చేయు విధానం నేరస్థుడు కొండేటి సంతోష్ కుమార్ సన్నాఫ్ సైదులు, వయస్సు.19 సంవత్సరములు పధవ తరగతి వరకు చధువుకుని కూలి పనికి వెల్లుచూ త్రాగుడు మరియు ఇతర వ్యసనాలకు అలవాటు పడి అతనితో పాటు పనికి వచ్చిన ఒక మైనర్ బాలునితో స్నేహము చేసి ఇద్దరు కలిసి చెడు వ్యసనాలకు బానిస అయ్యి మోటార్ సైకిల్ ధోంగతనాలు చేయాలని నిర్ణయించుకుని వారిద్దరు కలిసి నల్లగొండ, హాలియా,మిర్యాలగూడ, వాడపల్లి ప్రాంతాల్లో మోటార్ సైకిళ్ళు దొంగతనాలకు పాల్పడినారు. హాలియా లో ధోంగతనము చేసిన ఒక మోటార్ సైకిల్ ను గుంటూరులో అమ్మి వచ్చిన డబ్బులను తమ జల్సాలకు ఖర్చు చేసినారు. గత నెల తేధి 25-06-2025 రోజున గుంటూరు జిల్లా మాచవరం మండలము పిన్నెల్లి గ్రామానికి చెందిన షేక్ మాబు వలి తన యొక్క స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ ను రైల్వే స్టేషన్ లో పార్క్ చేయగా ఎవరో గుర్తు తెలియని ధోంగలు అతని మోటార్ సైకిల్ ను ధోంగిలించగా అతడు నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ లో ధరఖాస్తు చేయగా నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ ఎస్హెచ్ఓ అయిన వై.సైదులు కేసు నమోధు పర్చినారు..ఇట్టి కేసులో జిల్లా ఎస్పీ నేరస్తులను కనిపెట్టడానికి ప్రత్యేక టీములను ఏర్పాటు చేయనైనధి. 6 గంటల సమయములో పానగల్ బైపాస్ రోడ్డు, నల్లగొండ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా నేరస్థుడు కొండేటి సంతోష్ కుమార్ మరియు ఒక మైనర్ బాలునితో కలిసి నల్లగొండ టు టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ధోంగిలించిన మోటార్ సైకిల్ మీధ వెల్లుచూ అనుమానాస్పదంగా కనిపించడం తో నల్గొండ-టు టౌన్ పోలీసులు పట్టుబడి చేసి నేరస్తుని వద్ధనుండి హాలియా లో ధోంగిలించిన (02) మోటార్ సైకిళు ్, మిర్యాలగూడ కు చెందిన (01) మోటార్ సైకిల్, వాడపల్లి కి చెందిన(01) మోటార్ సైకిల్, నల్లగొండ టూ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో ధోంగిలించిన (01) మోటార్ సైకిళ్ళను స్వాదీన పరచుకోవడం జరిగింది. ఇట్టి కేసును నల్గొండ డి.ఎస్.పి కి శివరాం రెడ్డి పర్యవేక్షణలో నల్గొండ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రాఘవ రావు ఆద్వర్యంలో ఇట్టి నేరస్థున్ని పట్టుబడి చేసి మోటార్ సైకిళ్ళు రికవరీ చేసిన నల్గొండ టు టౌన్ యస్. ఐ .సైదులు మరియు సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ పాయిలి రాజు, మరియు కానిస్టేబుల్ లావూరి బాలకోటి లను జిల్లా ఎస్పీ అభినందించనైనది.

## సిఐటియులో చేరిన అంగన్వాడీలు

- సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ప్రాజెక్టు కార్యాలయంలో సమ్మె నోటిస్ ఇవ్వడం జరిగింది
- సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి



మన ప్రగతి న్యూస్ /నర్సంపేట
నర్సంపేట ప్రాజెక్టు పరిధిలోని నల్లబెల్లి మండలంలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలు మంగళవారం సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి సమక్షంలో సిఐటియులో చేరడం జరిగింది.ఈ సందర్భంగా కాసు మాధవి మాట్లాడుతూ కార్మికుల మెడపై కత్తిలా వేలాడుతున్న లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక వర్గం ఉద్యమిస్తున్న తరుణంలో అంగన్వాడీలు సిఐటియులో చేరడం అభినందనీయమని, పోరాడే శక్తిని పెంచుతుందని, ఉద్యమాలకు ఊతమిస్తుందని తెలిపారు. అంగన్వాడీల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేసి విజయాలు సాధించింది సిఐటియు మాత్రమేనని ఆమె తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని విజయాలు సిఐటియు ఆధ్వర్యంలో సాధించడానికి ఈ చేరికలు మరింత బలాన్ని చేకూరుస్తాయని, ఉద్యమ శక్తిని పెంచుతాయని చేరిన అంగన్వాడీలను అభినందించారు. బుధవారం జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అంగన్వాడీలు పెద్ద సంఖ్యలో భాగస్వాములై విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం ప్రాజెక్టు ఆఫీసులో సమ్మె నోటీసు అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ పాల్గొన్నారు సిఐటియులో చేరిన అంగన్వాడి నాయకులు జాటోత్ సుజాత, పిన్నింటి రజిత, ఉదయ, జమున, భాగ్యమ్మ, సుమలత, కల్పన, శీలాభాయి, ఎండి అస్మత్ తదితరులు ఉన్నారు.

## గుండెపోటుతో మృతి చెందిన జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- మృతుడు ప్రసాద్ కుటుంబానికి టీయూడబ్ల్యూజే హెచ్ 143 అండగా ఉంటుంది
- సంతాప సభలో రాష్ట్ర ఉపాధ్యక్షులు లాయక్ పాషా



మన ప్రగతి న్యూస్/ వేములవాడ
రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన టీవీ9 రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ ఇటీవలే గుండెపోటుతో మృతి చెందారు. కడు పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పేద జర్నలిస్టు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం వేములవాడ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సంతాప సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం లాయక్ పాషా మాట్లాడుతూ జర్నలిజాన్ని వృత్తిగా ఎన్నుకొని జీవనాన్ని కొనసాగిస్తున్న ప్రసాద్ అకాల మరణం జర్నలిస్టులోకానికి తీరని లోటన్నారు. మృతుడు ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వం, టీవీ9 యాజమాన్యం ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరారు. నిలువ నీడలేని ప్రసాద్ కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ను వెంటనే మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. మీడియా అకాడమీ ద్వారా తక్షణమే లక్ష రూపాయల సహాయం, మృతుడి భార్యకు పెన్షన్ సౌకర్యాన్ని కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. మృతుడి కుటుంబానికి తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం అల్లం నారాయణ ,మారుతి సాగర్ ల ఆధ్వర్యంలో అండగా నిలుస్తామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షులు రేగుల రాము, టెంజు జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొలిపాక నరసయ్య, ప్రధాన కార్యదర్శి జితేందర్ రావు లతోపాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## నిరుపేదల గుండెల్లో చిరస్మరణీయుడు వైయస్ఆర్

- పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్

మన ప్రగతి న్యూస్/ నర్సంపేట
నిరుపేద గుండెల్లో చిరస్మరణీయుడు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చిరస్థాయిగా పేద ప్రజల గుండెల్లో వైయస్సార్ నిలిచారని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ అన్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి పురస్కరించుకొని నర్సంపేట స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాదయాత్ర చేసి రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజా సంక్షేమమే నిదానంగా ప్రభుత్వం నడవాలని ఎన్నో పథకాలు, ఆరోగ్యశ్రీ, 108, 104, ఫీజ్ రియింబర్స్ మెంట్, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇల్లు, పావలా వడ్డీకే రుణాలు, వడ్డీ లేని రుణాలు, జలయజ్ఞంతో, సహా ఎన్నో గొప్ప పథకాలను తీసుకువచ్చి పథకాల అమల్లో దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు, తన పాదయాత్రతో 2004, 2009, వరుసగా రెండు సార్లు కాంగ్రెస్ పార్టీని



అధికారంలోకి తీసుకు వచ్చిన గొప్ప నేత దిగంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ ఎర్ర యాకుబ్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు ఎలకంటి విజయ్ కుమార్, ములుకల సాంబయ్య, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, తదితరులు పాల్గొన్నారు..

## విద్యుత్ ఘాతంతో యువరైతు మృతి..

మన ప్రగతి న్యూస్/యాదాద్రి భువనగిరి ప్రతినిధి:
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీ నగర్ మండల పరిధిలోని రావి పహాడ్ తండా గ్రామానికి చెందిన బానోత్ నరేష్ నాయక్ తండ్రి బాలు వృత్తి వ్యవసాయం తన సొంత వ్యవసాయ క్షేత్రంలో బోరు మోటర్ వద్ద విద్యుత్ ఘాతంతో మృతి చెందాడు. మృతునికి సంవత్సరం క్రితం వివాహం జరిగింది.



మన ప్రగతి
బుధవారం 09 జూలై 2025

## రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన కోసం ఎమ్మార్వోకు వినతిపత్రం



**మన ప్రగతి న్యూస్/రామన్నపేట:**
2026 నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా పాత నియోజకవర్గమైన రామన్నపేటకు ప్రాధాన్యతని ఇచ్చి నియోజకవర్గంగా ఏర్పాటు చేయాలని సోమవారం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అఖిలపక్షం ఆధ్వర్యంలో తహశీల్దార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నియోజవర్గ సాధన సమితి అధ్యక్షుడు రెబ్బసు రాములు మాట్లాడుతూ 1952లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గంగా ఏర్పడి ఎందరో మహానుభావులు పాలించి, ఎమ్మెల్యేలుగా గెలుపొంది రామన్నపేటకు ప్రాతినిధ్యం వహించారు. 2008లో డీలిమిటేషన్ కమిటీ ఆధ్వర్యంలో రామన్నపేటని రద్దు చేయడం జరిగింది. ఇప్పుడు తిరిగి నియోజకవర్గం ఏర్పడేంతవరకు రామన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి పోరాడుతుందని వారు డిమాండ్ చేశారు. నియోజకవర్గాన్ని సాధించుకోవడానికి అవసరమైతే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను కదిలించి సాధించుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బొడ్డుపల్లి లింగయ్య, కన్నెగంటి వెంకటేశ్వరా చారి, యాదాసు లక్ష్మణ్, ఎస్.కె చాంద్, ఎండి ఫజల్, ఎర్ర. రమేష్ గౌడ్, గంగాపురం యాదయ్య, పరిటాల రవి గౌడ్, వర్కాల గోపాల్, నోముల శంకర్,జెట్టి శివ ప్రసాద్, బందెల అశోక్, బత్తుల సత్తయ్య, వీరమల్ల ముత్తయ్య, గడ్డం యాదగిరి, శ్రీ రామోజీ నరసింహ చారి, బొడ్డుపల్లి కాడయ్య, దండుగుల రాములు, బొడ్డు శంకరయ్య, పెండెం రవీందర్, మొగిలి కృష్ణ, కర్రె మల్లయ్య ,కూనూరు గోపాల్ తదితరులు పాల్గొన్నారు..

## పది లో టాప్ విద్యార్థులకు సేవాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో బహుమతి ప్రధానం



**మన ప్రగతి న్యూస్/రామన్నపేట:**
2024-25 విద్యా సంవత్సరానికి మునిపంపుల ఉన్నత పాఠశాలలో 500 పైచిలుకు మార్కులు సాధించిన విద్యార్థులకు సేవాభారతి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నగదు బహుమతిని ప్రధానం చేయడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన పోషకులు మన్నె పద్మారెడ్డి పాఠశాలలో 523 మార్కులు సాధించిన అయేషా తనీమ్ కు 1216/-, 515 మార్కులు సాధించిన జనపాల మానసకు 1016/-, 509 మార్కులు సాధించిన పెద్దబోయిన నిఖిల్ కుమార్ కు 816/- నగదును ప్రోత్సహకంగా అందించారు. ఈ సంవత్సరం 10 వ తరగతితో పాటు 9 వ తరగతిలో మొదటి మూడు స్థానాలు పొందిన వారికి కూడా బహుమతి అందజేస్తానని ప్రకటించారు మరియు మునిపంపుల గ్రామ వాసి అయిన ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడు పెద్ది దామోదర్ ని సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని మన పాఠశాలను జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కట్టా యాదయ్య, న్యాయవాది యాదాసు యాదయ్య, ఏలూరి రవి, తొల్పునూరి చంద్రశేఖర్, మామిడి అంజిరెడ్డి, ప్రా. పా.ప్రధానోపాధ్యాయుడు ధర్మేందర్, సేవాభారతి సభ్యులు మిర్యాల శ్యాంసుందర్, చొల్లేటి ప్రభాకరాచారి, ఈ పూరి నర్సింహ, మేకల మల్లారెడ్డి, సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పెద్ది చక్రపాణి, ఉపాధ్యాయులు తిరుమల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, మనోహర్, మంజుల, త్రివేణి ప్రసాద్, సరోజ, పాల్వంచ హరికిషన్, కంచి రవి కుమార్, కృష్ణయ్య, శ్రీశైలం, సునీత, రాకేష్, అమరయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను హరించే 4 లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి




**మన ప్రగతి న్యూస్/రామన్నపేట:**
సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల హక్కులను హరించే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొవచ్చిన 4 లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో జరిగిన ఏఐటీయూసీ ముఖ్య నాయకుల సమావేశంలో ఇమ్రాన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 8 గంటల పని దినాన్ని 10 గంటలకు మారుస్తూ జీవో నెంబర్ 282ను తీసుకువచ్చి కార్మికులను బానిసలుగా మార్చే ప్రయత్నం చేస్తుందని వాటిని కార్మికులు ఐక్యంగా పోరాడి తిప్పి కొట్టాలని అయన పిలుపునిచ్చారు. కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, కనీస వేతనం 26 వేలు మరియు కనీస పెన్షన్ నెలకు రూ 5 వేలు ఇవ్వాలని,స్కీమ్ వర్కర్ లను క్రమబద్ధీకరించి ఉద్యోగ భద్రత కల్పించాలనీ, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని, ట్రాన్స్ పోర్ట్ రంగ కార్మికులైన లారీ, ఆటో, మరియు హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, 2019 మోటార్ వాహనాల చట్టాన్ని రద్దు చేయాలని, రేపు 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె ను విజయవంతం చేయాలని ఇమ్రాన్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహ, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు గౌరిగే నరసింహ, మండల అధ్యక్షులు బత్తుల సత్యం, ప్రధాన కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి దుర్యోధన్, నాయకులు పర్శ సుదర్శన్, ఉట్కూరి కృష్ణ, సి హెచ్ మల్లయ్య, తోటకూరి అంజయ్య, బండ స్వామి, గౌరిగే రవి, మోటే నగేష్, పల్లె ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన జిల్లా పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం ఏర్పాటు



**మన ప్రగతి న్యూస్/రామన్నపేట:**
జిల్లా నూతన పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం కార్యవర్గాన్ని పద్మ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షుడు చెలమల్ల ధనుంజయ కార్యవర్గ సభ్యుల వివరాలను తెలియజేయడం జరిగింది.కార్యవర్గ సభ్యుల వివరాలు కర్నాటి నరేందర్ అధ్యక్షుడు, ఐటిపాముల భీమయ్య ప్రధాన కార్యదర్శి,కొలను నరేందర్, చెరుపల్లి భాస్కర్ ఉపాధ్యక్షులు, చిట్యాల వెంకటేశం కార్యాలయ కార్యదర్శి, బొద్దుల నారాయణ, మిర్యాల కార్తీక్ కుమార్ సహాయ కార్యదర్శులు,గుర్రం కృష్ణ కోశాధికారి,చలమల్ల ధనుంజయ కార్యనిర్వాహకుడు,కార్యవర్గ సభ్యులుగా అప్పం పృథ్వీరాజ్,మహేశ్వరం ప్రసాద్, పసునూరి నిత్యానందం,దొంత సంతోష్ కుమార్,బల్ల హేమంత్ కుమార్,బొద్దుల పురుషోత్తం లు ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించడం జరిగినది

## మల్దకలు మండల స్వేరోస్ నూతన కమిటీ అధ్యక్షుడిగా అరెపోగు శంకర్



**మనప్రగతిన్యూస్/ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:**
జోగులాంబ గద్వాల జిల్లాలోని స్వేరో రాష్ట్ర కమిటీ ఆదేశం మేరకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అడుగుజాడల్లో ముందుకు వెళ్లే ప్రయత్నంలో మల్దకల్ మండల కేంద్రంలో స్వేరోస్ నూతన మండల కమిటీని జోగులాంబ గద్వాల జిల్లా స్వేరోస్ అధ్యక్షులు బండారి సునందు హాజరై మల్దకల్ మండల కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఈ కార్యక్రమంలో సునంద మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లాలోని స్వేరోస్ ను ముందుకు తీసుకెళ్లే నిర్మాణంలో మనమందరం కూడా అక్షరం ఆరోగ్యం ఆర్థికం ఆత్మగౌరవమని నాలుగు స్తంభాలపైన నడవాల్సిన సందర్భం ఎంతైనా ఉండదని మనమందరము కూడా స్వేరోస్ను ముందుకు తీసుకెళ్లే విధంగా మనమందరం కలిసి పనిచేయాలని కచ్చితంగా మల్దకల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో కూడా కమిటీ విలువ ఏర్పాటు చేసి స్వేరోస్ ను ముందుకు తీసుకెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కలలుగన్నటువంటి ఆశయాలను నెరవేర్చుటకై స్వేరోను మనమందరం కూడా ఆకాశమే హద్దుగా పెట్టుకుని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆలోచన విధానాన్ని మనమందరం కూడా అక్షరాన్ని ఆయుధంగా మలుచుకొని నాయకులుగా ఎదిగే కార్యక్రమాన్ని ముందుకు చేపడుతూ మనమందరం కూడా భవిష్యత్తులో గొప్ప నాయకులు ఎదగాలన్నది స్వేరోస్ యొక్క ముఖ్య అజెండా అని అన్నారు సందర్భంగా మాట్లాడుతూ. మల్దకల్ మండల నూతన కమిటీ అధ్యక్షుడు ఆరేపోగు శంకర్ఉపాధ్యక్షుడు సాయి కుమార్ ప్రధాన కార్యదర్శి రవి కార్యదర్శి ప్రశాంత్ సభ్యులు సతీష్ లక్ష్మణ్ ఆమోస్ గా నియమించడం జరిగిందిఅన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరో రవీందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రికి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**మన ప్రగతి న్యూస్/రామన్నపేట:**
రామన్నపేట మండల కేంద్రంలో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్,జిల్లా కాంగ్రెస్ నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి,గోదాస్ పృథ్వీరాజ్, వనం చంద్రశేఖర్,జెల్లా వెంకటేశం,సాల్వేర్ లింగం,కొత్తపల్లి అబ్రహం కుమార్ ,కోట సుధాకర్,పాండు రంగాచారి,కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్,మినుముల సందీప్, దుర్యోధన్,నోముల చిరంజీవి,మహమ్మద్ రిజ్వాన్,మహమ్మద్ అజార్,ఇనాయతుల్లాహ బేగ్ ,మేడి శంకర్,గుంటి శ్రీనివాస్,అక్కినేని రవీందర్, గరిసె రవి తదితరులు పాల్గొన్నారు.

## తూర్పాటి నాగయ్య కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీటీసీ గుగ్గిళ్ళ నరసయ్య



**మన ప్రగతి న్యూస్/లింగాల గణపురం.**
లింగాల గణపురం మండలం లోని నేలపోగుల గ్రామానికి చెందిన తూర్పాటి నాగయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటూ కుటుంబానికి ఆర్థిక సహాయం గా 100 కేజీల బియ్యం అందించిన కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి దళిత రత్న డాక్టర్ గుగ్గిల నరసయ్య. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గైని ప్రవీణ్ గౌడ్ గోల్కొండ నాగరాజు బాకీ అశోక్ ఆకుల సత్తయ్య కడగంచి యాదగిరి పల్నాటి ఎల్లయ్య బాష్పాక బిక్షపతి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించిన టిఆర్ఎస్ నాయకులు



**మన ప్రగతి న్యూస్/లింగాల గణపురం.**
జనగామ శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి ని పరామర్శించిన లింగాల గణపురం బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మండల అధ్యక్షులు ఎదునూరి వీరన్న ఉడుగుల భాగ్యలక్ష్మి గ్రామ పార్టీ అధ్యక్షులు కేమిడి యాదగిరి కోఆప్షన్ సభ్యులు ఎండి జానీ సీనియర్ నాయకులు ఎడ్ల రాజు లింగాల వెంకటేష్ ఏముల శ్రీను వీరస్వామి నాగిని నర్సిరెడ్డి రమేష్ తదితరులు ఉన్నారు.

## స్కామ్ ను నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటా గంగుల వెంకట్ రాజిరెడ్డి సవాల్



**మన ప్రగతి న్యూస్/రామన్నపేట:**
మండలంలో లబ్ధిదారులకు మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల స్కీమ్ లో కాంగ్రెస్ నాయకులు చేతివాటం ప్రదర్శించారని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంగుల వెంకటరాజి రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం నాడు స్థానిక రహదారి బంగ్లాలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల వీరేశం చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు నియోజకవర్గంలో, మండలంలో ఎలాంటి అభివృద్ధి జరగడం లేదని మతిభ్రమించి ఆరోపణలు చేస్తున్నారని,మీరు వస్తే 18 నెలల నుండి జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను కళ్లకు కట్టినట్టు చూపిస్తామని తెలిపారు. మండలంలో 684 ఇండ్లు మంజూరయ్యాయని రేపు కొన్ని గ్రామాలలో ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభిస్తారని తెలిపారు. ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని,రామన్నపేటలో 8 ఇండ్లు నిర్మాణానికి తుది దశలో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం 10 సంవత్సరాల పాలనలో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలను దృష్టిలో పెట్టుకొని రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ప్రజల నుంచి వచ్చే ఆదరణ చూసి తట్టుకోలేకపోతున్నారని విమర్శించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ నాయకులకు ప్రజలే తగిన బుద్ధి చెప్తారని పేర్కొన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు వాస్తవాలు మాట్లాడాలని లేకుంటే ప్రజలలో ఆదరణ కోల్పోయి కనుమరుగైతారని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎండి జమీరుద్దీన్, సీనియర్ నాయకులు జినుకల ప్రభాకర్, బత్తుల కృష్ణ, గురుజాల అంజిరెడ్డి,గోదాసు పృథ్వీరాజ్,వనం చంద్రశేఖర్, జెల్ల వెంకటేష్, బొడ్డుపల్లి లింగయ్య, కోట సుధాకర్,కూనూరు కృష్ణ,ఎర్ర శేఖర్ గౌడ్,సాల్వేరు లింగం, గొలుసుల ప్రసాద్,కొమ్ము శేఖర్, మేడి శంకర్, గురుకు శివ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత బంధు నిధులను విడుదల చేయకుండా దళితులను రాజకీయంగా వాడుకుంటున్న కాంగ్రెస్ పార్టీ

- ఎలాంటి షరతులు లేకుండా రెండో విడత దళిత బంధును విడుదల చేయాలి.
- తూర్పాటి రాజు బిజెపి పట్టణ అధ్యక్షులు.



**మన ప్రగతి న్యూస్/హుజురాబాద్:**
భారతీయ జనతా పార్టీ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు ఆధ్వర్యంలో శనివారం రోజు హుజురాబాద్ ఆర్డిఓ ఆఫీస్ లో ఏ ఓ భాస్కర్ కి దళిత బంధు రెండో విడత మంజూరు చేయాలని ఆర్డీవో ఆఫీస్ వద్ద నిరసన తెలిపి వినతి పత్రం అందజేసారు.బిజెపి పట్టణ అధ్యక్షులు తుర్పాటి రాజు మాట్లాడుతూ దళిత బంధు నిధులని మంజూరు చేయకుండా దళితులని కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని విమర్శించారు. కేవలం స్థానిక సంస్థల ఎలక్షన్ లో గెలవడం కొరకు దళిత బంధు డ్రామా ఆడుతుందని. దళిత బంధు మంజూరు కాకుండా కౌశిక్ రెడ్డి చేసినటువంటి తప్పిదాన్నే కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తు ఉన్నది అన్నారు. రెండో విడత దళిత బంధు నిధులు విడుదలయ్యే సమయానికి ఆలస్యమై 2023 అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ కారణంగా నిలిచిపోయినదిఅన్నారు.దళిత బంధును గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దళితులను ఓటు బ్యాంకుగా వాడుకుంటుందని దళితుల పట్ల చిత్తశుద్ధి లేదన్నారు. దళిత బంధు నిధులని మంజూరు చేయకుండా అడ్డుపడితేదళితుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రెండో విడత దళిత బందు నిదులను మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు నల్ల సుమన్,యంసాని శశిధర్,తిప్పబత్తిని రాజు,అంకటి వాసు,సబ్బని రమేష్, పడారి కొమరయ్య,బోరగాల సారయ్య,గంట సంపత్,ఒడ్నాల చంద్రిక, కొలిపాక వెంకటేష్,బూత్ అధ్యక్షులు క్యాష వెంకటేస్,రాజేష్ ఖన్నా, అయిత సందీప్,గరిగ శివకృష్ణ,చెత్తర్ సింగ్ తాళ్లపెల్లి దేవేంద్ర,కొడిమ్యాల పవన్ కుమార్,రాపాక రాజు,ఆవుల సదయ్య,భాస్కర్ యాదవ్,గుడపాటి కొండారెడ్డి,నీలం రవీందర్,గంధం సంతోష్,తూర్పాటి సునీల్, నాయకులు కార్యకర్తలు దళిత బంధు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు

- రాష్ట్రంలోనే ప్రథమంగా జిల్లాలో అమలు
- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



మన ప్రగతి న్యూస్ / సిరిసిల్ల జిల్లా స్టాపర్

జిల్లాలోని 458 ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసేందుకు గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా వెల్లడించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జెడ్పి.హెచ్.ఎస్ లో మధ్యాహ్న భోజనం సిద్ధం చేసే గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ మంగళవారం మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులకు కట్టెల పొయ్యి పై ఆహార పదార్థాలు సిద్ధం చేయవద్దని సూచించారు. దీంతో వాతావరణ కాలుష్యం, ఇతర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. జిల్లాలోని 458 ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమిక ఉన్నత, ఉన్నత పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ పై సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధముగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం గ్యాస్ స్టౌ లపై సిద్ధం చేయనున్నారు. ఇందులో భాగంగా ముందుగా సిరిసిల్ల లోని గీతా నగర్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ప్రారంభించారు.

## ఫోటో స్టూడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు

- బాధితులకు కుటుంబ భరోసా చెక్కులను అందజేసిన రాష్ట్ర నాయకులు



మన ప్రగతి న్యూస్ /సదాశివపేట :

సదాశివపేట పట్టణంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగుల విజయకుమార్ ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నైవేద్యాల సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారిని అందరిని చల్లగా చూడాలని వేడుకున్నారు. అనంతరం ఫంక్షన్ హాల్ లో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిగా తెలంగాణ రాష్ట్ర ఫోటోగ్రఫీ సంక్షేమ సంఘం కోశాధికారి మాధవరెడ్డి, జిల్లా అధ్యక్షులు సుప్పాల శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శి దాసరి శ్రీధర్,లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కుటుంబ భరోసా కింద బాధితులు సామల రవికుమార్ కుటుంబ సభ్యులకు రూ 1,60,000 చెక్కును అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబ భరోసా ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు బిట్ల రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి జయచింతన్, కోశాధికారి కరుణాకర్, నాయకులు శ్రీనివాస్, మహేష్, శ్రీకాంత్, రుమాండ్ల రాజు, బందారి పాండు, మల్లేశం సత్యనారాయణ, వివిధ మండల, పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## పాటల పల్లకి నీ విజయవంతం చేద్దాం ఉద్యోగాలు సాదిద్దాం

- తెలంగాణ ఉద్యమ కళాకారుల వేదిక
- రాష్ట్ర కార్యదర్శి బండకాడి గణేష్.



మనప్రగతి న్యూస్/గజ్వేల్ రూరల్:

తెలంగాణ ఉద్యమంలో గోసి, గొంగడేసి ఆడి పాడి ఆంధ్ర వలస వాదుల పెత్తందారీ వ్యవస్థను ప్రతి ఒక్కరికి తెలిసేలా పాటలతో ఉద్యమాన్ని ఉధృతం చేసిన కళాకారులు నేడు దుర్భరస్థితిలో ఉన్నారు.గత ప్రభుత్వం ఉద్యమ కళాకారులను ఆదుకుంటామని సాంస్కృతిక సారధిలో 550 మందికి ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ అర్హులైన ఉద్యమ కళాకారులకు అన్యాయం జరిగింది.అందరికీ తెలుసు అలాగే ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా ఉద్యమ కళాకారులకు న్యాయం జరుగుతుందని ఆశతో తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ఉమ్మడి పది జిల్లాల్లో పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న ఉద్యమ కవి గాయకులు నేర్నాల కిషోర్ ఆధ్వర్యంలో ఈనెల 13న మెదక్ జిల్లాలోని టిఎన్జీవో భవన్లో ఏర్పాటు పాటల పల్లకిలో 12 గంటలు కార్యక్రమ%శీ% జరుగుతుందని దానికి సంబంధించిన పోస్టర్ ను గజ్వేల్ ప్రెస్ క్లబ్ లో స్థానిక కళాకారులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఉమ్మడి మెదక్ లో జరిగే పాటల పల్లకి లో 12 గంటలు కార్యక్రమానికి ప్రభుత్వ ప్రజా ప్రతినిధులు అధికారులు అనధికారులు తెలంగాణ ఉద్యమ కవులు కళాకారుల పాల్గొనే ఈ సభ లో కళాకారుల జీవితం ఎలా ఉన్నది గోస,బాధలు ఆట,పాటల ద్వారా ప్రభుత్వానికి తెలిజేస్తూ తప్పకుండా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కళాకారులను ఆదుకోవాలని సాంస్కృతిక సారధిలో ఉద్యోగాలు ఇవ్వాలని చేసే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి మన గజ్వేల్ నియోజకవర్గం నుంచి కళాకారులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు.కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి సోము నరేష్,ఉపాధ్యక్షుడు సిరియాల్,డప్పు ప్రశాంత్,అక్కారం ఎల్ల%శీ%,గణేష్, కనకరాజు, మల్లేష్ ,రమేష్ ,ప్రవీణ్ లు పాల్గొన్నారు.

### మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి

# ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివి

- తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రాజేందర్ రెడ్డి
- వైయస్ రాజశేఖర్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఆదర్శంగా తీసుకోవాలి
- పాలకుర్తి లో ఘనంగా వైఎస్ఆర్ 76 వ జయంతి వేడుకలు



మనప్రగతిన్యూస్ /పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి:

మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి చేసిన సేవలు మరువలేనివని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు హనుమండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్.వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఝాన్సీ రాజేందర్ రెడ్డి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం ఎంతో కృషి చేశారని ఆయనను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదర్శంగా తీసుకొని వచ్చే స్థానిక ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని అన్నారు. వై ఎస్ ఆర్ పాలన సామాన్య ప్రజల మనసుల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయిందని,అందించిన సంక్షేమ పథకాల 108, 104 లాంటి అత్యవసర వాహన సేవలు ద్వారా లక్షలాది మంది ప్రజల జీవితాలలో వెలుగులు నింపాయని,అలాంటి నాయకుడి జయంతిని గుర్తుంచుకోవడం ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత, అని అన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు జలగం కుమార్, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాస్ హరీష్ గౌడ్,ఎస్సీ సెల్ మండల పార్టీ అధ్యక్షుడు గాదెపాక భాస్కర్, ఎస్టి సెల్ మండల పార్టీ అధ్యక్షుడు లావుడియా భాస్కర్ నాయక్, మాజీ ఎంపీపీలు గడ్డం యాకసోమయ్య,కారుపోతుల శ్రీనివాస్ గౌడ్, దేవస్థానం మాజీ చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి యాదవ్,పాలకుర్తి సహకార బ్యాంకు మాజీ చైర్మన్ విరమనేని యాకాంతరావు, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ఎండి.మదర్‌వల్మిడి గ్రామ మాజీ సర్పంచ్ బిసు లలిత,మండల పార్టీ నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్,పెనుగొండ రమేష్, డాక్టర్. మేడారం సుధాకర్,కమ్మగారి నాగన్న,ఎండి సలీం, కామారపు సునీల్, పన్నీరు వెంకటేశ్వర్లు,గుడ్ల వెంకన్న, గాదెపాక ఎల్లయ్య, కొంగరి రాములు పాల్గొన్నారు.

## సాధారణ రైతులా మారిన నకిరేకల్ ఎమ్మెల్యే



మన ప్రగతి న్యూస్/రామన్నపేట:

నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వేముల వీరేశం ఒక సాధారణ రైతు గా మారి తన వ్యవసాయ క్షేత్రంలో వరి నాట్లు వేశారు.కూలీలతో సమానంగా దుక్కి దున్ని,నారు వేశారు.స్వయంగా నారు కట్టి కూలీలకు పంచిన వీరేశం.ఎమ్మెల్యే స్థాయిలో వుండి కూడా ఒక సామాన్యమైన జీవితాన్ని గడపడం, ఆస్వాదించడం ఆయనకే సొంతం.

## ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ కలిగి ఉండాలి

- ఎమ్మార్వో ముప్పు కృష్ణ



మన ప్రగతి న్యూస్/నల్లబెల్లి

మండలంలో ని మేడిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాల యందు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎమ్మార్వో కృష్ణ స్ఫూర్తి కార్యక్రమం గురించి ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు తగు సూచనలు, ఆర్థిక క్రమశిక్షణ, భవిష్యత్తు మార్గ నిర్దేశం, గురించి ఎమ్మార్వో ముప్పు కృష్ణ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసిబి బ్యాంక్ మేనేజర్ ఏ కృష్ణమూర్తి, పాఠశాల హెడ్ మాస్టర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



మనప్రగతి న్యూస్/ మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి :-

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చర్లపల్లి డివిజన్లో మాజీ ముఖ్యమంత్రి డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి జయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్‌లోని భరత్ నగర్‌లో ఘన నివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జీ హెచ్ ఎం సీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పాల్గొన్నారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బొంతు శ్రీదేవి మాట్లాడుతూ

వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజల పాలనకు సజీవ ప్రతీక అని, ఆయన చేసిన ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్ వంటి పథకాల ద్వారా లక్షలాది మంది పేద ప్రజలకు సహాయం జరిగినదని అన్నారు. రైతు బిడ్డలకు ధైర్యాన్ని, నిరుపేదలకు ఆశాజ్యోతిని అందించిన మహానాయకుడని కొనియాడారు. వైఎస్సార్ సేవలు తెలుగు ప్రజల మనస్సుల్లో చిరస్థాయిగా నిలుస్తాయని ఆమె తెలిపారు.

## కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు వైద్య పరీక్షలు




మన ప్రగతి న్యూస్/ నల్లబెల్లి

మండలంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో నల్లబెల్లి పీహెచ్ సి డాక్టర్ నిఖిల మెడికల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ సిబ్బంది వీ కోమల, ఆశ వర్కర్ పుష్ప, ప్రియదర్శిని ,రామ, పాఠశాల ఎస్ఓ ఎ. సునీత, ఏఎన్ఎం జ్యోతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీకి మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక




మన ప్రగతి న్యూస్/ నెల్లికుదురు:

ఇటీవల విడుదలైన బాసర త్రిబుల్ ఐటీ 2025 ప్రవేశ పరీక్షలో మండలం లోని మోడల్ స్కూల్ విద్యార్థులు జి. నందిని. వర్షిని, శ్రీవిద్య. అనూష ఎంపిక అయ్యారని ప్రిన్సిపాల్ ఉపేందర్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీనికి సహకరించినఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలియజేస్తు భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని వారు కోరుకునేటువంటి స్థానాన్ని దక్కించుకొని సమాజ అభివృద్ధికి తోడ్పాటు ఇవ్వాలని వారు ఆకాంక్షించారు.

## జర్నలిస్టు కుటుంబానికి అండగా ఉంటా

- టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి ఆర్థిక సహాయం
- రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



మన ప్రగతి న్యూస్/సిరిసిల్ల జిల్లా స్టాపర్

రాజన్న సిరిసిల్ల జిల్లా నియోజకవర్గనికి చెందిన టీవీ9 రిపోర్టర్ గార్దాసు ప్రసాద్ కుటుంబానికి అండగా ఉంటానని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ భరోసా ఇచ్చారు. ప్రసాద్ గుండెపోటుతో ఇటీవల మృతిచెందిగా విషయం తెలుసుకున్న విప్ మంగళవారం సిరిసిల్ల పట్టణంలోని వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరుపున రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని, విప్ ఆది శ్రీనివాస్ స్వయంగా 20 వేల రూపాయలను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. భవిష్యత్తులో కూడా ఈ కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. పిల్లల పై చదువులకు అండగా ఉంటానని తెలిపారు. వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ప్రసాద్ తల్లిదండ్రుల ఆరోగ్య చికిత్సకు ప్రభుత్వం తరఫున సహాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.ఈ మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప రెడ్డి, డి.పి.ఆర్.ఓ. వి.శ్రీధర్, ప్రింట్ ఎలెక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మన ప్రగతి
బుధవారం 09 జూలై 2025

## కస్తూరిబా గాంధీ విద్యాలయంలో స్ఫూర్తి కార్యక్రమం పై అవగాహన కల్పించిన ఎంపీడీవో



**మన ప్రగతి న్యూస్/నల్లబెల్లి**
మండలంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో స్ఫూర్తి కార్యక్రమం పై ఎంపీడీవో నరసింహమూర్తి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే భావోద్వేలను అధిగమించి చదువుపై దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రతి ఒక్క విద్యార్థి చదువుపై దృష్టి పెట్టి మంచి మార్కులు సంపాదించి తల్లిదండ్రులకు, పాఠశాల ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. ప్రతి ఒక్క విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని దాని కొరకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ సునీత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆగస్టు 13న హైదరాబాదులో జరిగే వికలాంగుల మహా గర్జనను విజయవంతం చేయండి

- కాళ్ల జంగయ్య.



**మన ప్రగతి న్యూస్/ హైదరాబాద్, నాచారం:**
వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వికలాంగులకు 6000 పెన్షన్, వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలు చేనేత గీత కార్మికులకు 4000 పెన్షన్ పెంచుతామని చెప్పి అధికారం చేపట్టి 18 నెలలైనా కానీ ఇప్పటివరకు పెన్షన్ పెంచకపోవడంతో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో ఆగస్టు 13న వికలాంగుల మహా గర్జన హైదరాబాదులో లక్షలాది మందితో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రేపటినుండి ప్రభుత్వానికి వివిధ రూపాలలో నిరసనలు తెలుపుటకు జూలై 9న విహెచ్పిఎస్, ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశాలు నిర్వహించి, జులై 10, 11 ,12 తేదీలలో ప్రతి నియోజకవర్గ ఎమ్మెల్యేలకు వినతి పత్రం అందజేయడం జరుగుతుంది. అదేవిధంగా జులై 13 నుండి జూలై 28 వరకు మందకృష్ణ మాదిగ జిల్లాల పర్యటనలు ఉంటాయని తెలిపారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే ప్రభుత్వంపై తాడోపేడో తెలుసుకోవడం కోసం ఆగస్టు 13న ఎల్బీ స్టేడియం హైదరాబాదులో లక్షలాదిమంది వికలాంగులు, పెన్షన్దారులందరితో వికలాంగుల మహా గర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిప్పల శ్రీధర్, ఆవుల పాండు యాదవ్, తుక్కోజి అమర్, బోడుప్పల్ మున్సిపాలిటీ ఇన్చార్జి గుండ్ల నరసింహ, అన్నందాసు, బిక్షపతి, సలహాదారులు రాజగోపాల్ , అజీజ్ తదితరులు పాల్గొన్నారు..


## ఘనంగా కడియం శ్రీహరి జన్మదిన వేడుకలు



**మన ప్రగతి న్యూస్/లింగాల గణపురం.**
లింగాల గణపురం మండల కేంద్రంలో స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తా నందు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలలో పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి కీసర దిలీప్ రెడ్డి ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ పిఎసిసి చైర్మన్ మల్గ శ్రీశైలం మార్కెట్ డైరెక్టర్లు నీల మోహన్ శ్రీలత రెడ్డి గ్రామ పార్టీ అధ్యక్షులు తాజా రవీందర్ రెడ్డి మండల నాయకులు కారంపూడి చంద్రయ్య బెజ్జం ఆంజనేయులు రాజశేఖర్ జంపన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని ప్రతిభ

- ఏకధాటిగా 20 తెలుగు పద్యాలను బోధించిన విద్యార్థిని.



**మనప్రగతి న్యూస్/శంకరపట్నం:**
ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు నేర్పిస్తున్న విద్యాబుద్ధులకు నిదర్శనం శంకరపట్నం మండలం ఎరడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బి.శృతిక 8వ తరగతి చదువుతోంది.విద్యార్థిని శృతిక ఏకధాటిగా 20 తెలుగు పద్యాలను అవలీలగా చదివి వినిపించింది.ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన వసతులతో పాటు మెరుగైన విద్య అందిస్తుందనడానికి నిదర్శనం ఏరడపల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలోని ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల శిక్షణ నైపుణ్యం.శృతిక విద్యతో పాటు ఆటపాటలలో కూడా చురుగ్గా ఉంటుందని ప్రధానోపాధ్యాయులు భూమ్రెడ్డి తెలిపారు.శృతిక 20 తెలుగు పద్యాలను అవలీలగా చెప్పడంతో విద్యార్థిని తల్లిదండ్రులు,మండల వివిధ స్థాయి అధికారులు,మండల ప్రజలు,ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# విద్యకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది

- ఇంటర్ అడ్మిషన్ లు పెరగాలి
- 10వ తరగతి పాస్ అయిన విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చేరాలి
- జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మనప్రగతిన్యూస్/జనగామ జిల్లా ప్రతినిధి :**
రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని,ప్రభుత్వ విద్య సంస్థ లలోనే ఉచితంగా మెరుగైన విద్య దొరుకుతుందని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో ఇంటర్ అడ్మిషన్ లపై ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాళ్లతో అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్ అడ్మిషన్ల కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు.జూనియర్ కళాశాలలో విద్యార్థుల ఎన్రోల్ మెంట్, మైనర్ రిపేర్ లు , విద్యార్తుల వసతి,ఇతర మౌలిక సదుపాయాలు తదితర అంశాల పై కలెక్టర్ చర్చించి అధికారులకు పలు సూచనలు చేశారు.జూనియర్ కళాశాలలో పూర్తి స్థాయి అడ్మిషన్స్ లు జరిగేలా చర్యలు తీసుకోవాలని,పదవ తరగతి పాస్ అయిన ప్రతీ విద్యార్థి ప్రభుత్వ జూనియర్ కళాశాల లో చదివేల చర్యలు తీసుకోవాలని తెలిపారు.అవసరం ఉన్న విద్యార్థులకు వివిధ సంక్షేమ హాస్టల్ లో వసతి సౌకర్యాలను కూడా కల్పించాలన్నారు.జూనియర్ కళాశాలలో సివిల్ వర్క్, విద్యుత్ సరఫరా, పారిశుధ్య, నీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన, మైనర్ రిపేర్ పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని,నిధులను సద్వినియోగం చేసుకుంటూ మరమ్మత్తు పనులు పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని కళాశాల లలో సౌకర్యాలు ఉండాలన్నారు.లెక్చరర్స్ కూడా సకాలంలో కళాశాలకు హాజరు కావాలన్ని,ఎప్పటికప్పుడు విద్యార్థుల సామర్థ్యన్ని పర్యవేక్షణ చేయాలన్నారు.ఈ సమావేశం లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్, డి. ఈ. ఓ, వివిధ సంక్షేమ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక



**మనప్రగతి న్యూస్/ మహాదేవపూర్:**
మహాదేవపూర్ మండలం ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రెస్ క్లబ్ ఆవరణలో వ్యవస్థాపక అధ్యక్షుడు బన్సోడా రామారావు ఆధ్వర్యంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మీర్జా ముబిన్ అహ్మద్ బెగ్, ఉపాధ్యక్షుడు జాగరి అశోక్, వీర గంటి రాజు, ప్రధాన కార్యదర్శి అడప రమేష్, కార్యదర్శి సుభాష్ చంద్రబోస్, కోశాధికారి మజీద్, కార్యవర్గ సభ్యులు చిటికేసి శ్రీనివాస్, దేవేందర్, సాకేత్, శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మీర్జా ముబిన్ అహ్మద్ బెగ్ మాట్లాడుతూ కార్యవర్గ సభ్యులు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రుల సహకారంతో ప్రెస్ క్లబ్ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. తనపై నమ్మకంతో తనకు బాధ్యతలు అప్పగించిన పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు శశాంక్, కేదారి ప్రవీణ్ కుమార్, పరమ రాజ్యుల శివకుమార్, రాజబాబు, సంతోష్,చాగర్ల రాజు. గోరంట్ల రాజు, తదితరులు పాల్గొన్నారు


## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

- ప్రభుత్వ పరంగా అన్ని విధాల ఆదుకుంటాం
- కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి



**మన ప్రగతి న్యూస్ / సిరిసిల్ల జిల్లా స్టాపర్**
రాజన్న సిరిసిల్ల జిల్లా లో ఇటీవల హార్ట్ ఎటాక్ తో మరణించిన టీవీ9రిపోర్టర్ గర్దాస్ ప్రసాద్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ కో కన్వీనర్ కనిమేని చక్రధర్ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ప్రసాద్ మరణం తీవ్ర ద్రిగ్భంతికి గురిచేసిందని ఓ మంచి జర్నలిస్ట్ ను కోల్పోవడం జర్నలిస్ట్ లోకానికి తీరని లోటని అన్నారు.ప్రసాద్ కుటుంబాన్ని ప్రభుత్వ, కాంగ్రెస్ పార్టీ పరంగా అన్నివిధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు.మృతుడు ప్రసాద్ కుటుంబానికి తనవంతు ఆర్థిక సహాయంగా రూ.5000. రూపాయలు అందజేశారు.. ఈ కార్యక్రమం లో జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి సత్తు శ్రీనివాస్ రెడ్డి,అన్నాల్దాస్ భాను,ఆరుట్ల మహేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నోట్ బుక్ లను అందచేయడం అభినందనీయం



**మన ప్రగతి న్యూస్/ నెల్లికుదురు :**
విద్యార్థులకు ఉచితంగా నోట్బుక్కులు అందజేయడం అభినందనీయమని మండల విద్యాశాఖ అధికారి ఏ రామ్ దాస్ అన్నారు. మండలంలోని మదనతుర్తి గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ డి సోమయ్య అదే గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు మంగళవారం ఉచితంగా నోట్బుక్లను పంపిణీ చేశారు. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ కరుణాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్పీహెచ్ఎస్ మునిగిలవీడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు స్వప్నతో కలిసి ఎంఈఓ పాల్గొని మాట్లాడుతూ రిటైర్డ్ టీచర్ సోమయ్య పుట్టినరోజును పురస్కరించుకొని తన సొంత గ్రామం పై మమకారం చూపుతూ విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్కులను అందజేయడం ఆదర్శప్రాయమని, విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే సకల సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారుఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఉపాధ్యాయ బృందం జే. రాజు, ఈ. మధుబాబు, కే. జనార్ధన్, పి. శిరీష, బికిరమై, కే. చందన్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- లేబర్ కోడ్ ల అమలుకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు
- నేటి సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటిస్తూ నాలుగు లేబర్ కోడ్ ల రద్దును కోరుతూ నేడు (బుధవారం) రోజున దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులు, రైతులు, కూలీలు, వివిధ వర్గాల ప్రజలు, ప్రజాసంఘాలు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చిట్యాల సోమన్న తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మాచర్ల సారయ్య పిలుపునిచ్చారు.మంగళవారం జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో గల తెలంగాణ రైతాంగ సాయిధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ స్మారక భవనంలో ప్రజా సంఘాల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ల ప్రయోజనం కోసం పనిచేస్తుందని,దేశాన్ని కార్పోరేట్ శక్తులకు దారదత్వం చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నీ ప్రైవేటు పరం చేస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ గతంలో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను రద్దుచేసి కార్మికులను మోసగిస్తూ నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువస్తుందని దుయ్యబట్టారు.కనీస వేతనం,సంఘం పెట్టుకునే హక్కు,సమ్మె హక్కు,నేల రాయబద్దాయని, ఎనిమిది గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మికులను శ్రమ దోపిడికి గురి చేస్తుందని విమర్శించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభాలైన ప్రభుత్వ రంగ సంస్థలను ధ్వంసం చేస్తూ ప్రభుత్వ రంగంలో కార్మిక ఉద్యమంపై దాడి చేస్తుందని మండిపడ్డారు. కులం, మతం, అస్తిత్వ భావజాలంతో కార్మికుల ఉద్యమాన్ని దెబ్బతీసేందుకు రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి ప్రయత్నిస్తుందన్నారు. జాతీయస్థాయి కార్మిక సంఘాల సారాధ్యంలో ఈ నెల 9న (నేడు)దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం కర్తవ్యంగా భావించి సమ్మెలో పాల్గొనాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సోమసత్యం, తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి ఎదనూరి మదార్, సిఐటియు నాయకులు మాసంపల్లి నాగయ్య, రైతు సంఘం మండల కన్వీనర్ బెల్లి సంపత్, రైతు సంఘం మండల నాయకులు ముస్కు ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నియమ నిబంధనలు పాటించని ప్రైవేటు స్కూల్ పర్మిషన్లు రద్దు చేయాలి

- డిఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ




**మన ప్రగతి న్యూస్/ కమలాపూర్:**
హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రం ఉన్నటువంటి ప్రైవేటు స్కూలు ప్రభుత్వ నియమ నిబంధనలను పాటించని వాటి పర్మిషన్లు రద్దు చేయాలని డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కమలాపూర్ ఎం ఈ ఓ కార్యాలయంలో వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ కమలాపూర్ మండల పరిధిలో ఉన్నటువంటి కేరళ మోడల్ స్కూల్, కృష్ణవేణి టాలెంట్ స్కూల్, హైటెక్ ఇంటర్నేషనల్, స్కూల్ విశ్వభారతి, మర్రిపెల్లిగూడెం గ్రామంలో ఉన్న శాంతినికేతన్, కాకతీయ విద్యాలయం, కన్నూర్ గ్రామములో ఉన్న ఉన్న సిద్ధార్థ హైస్కూల్, అంబాల గ్రామములో ఉన్న సిద్ధార్థ హైస్కూల్,మరియు సాకేత హై స్కూల్, శనిగరంలో ఉన్న శ్రీ చైతన్యతో పాటు ఇతర ప్రైవేటు స్కూల్లో ప్రభుత్వ నియమ నిబంధనలకు వ్యతిరేకంగా బుక్స్, యూనిఫామ్స్ మరియు స్టేషనరీ వస్తువులు అధిక రేట్లకు అమ్ముతూ విద్యాశాఖ నిబంధనలను పాటించకుండా విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.చాలావరకు ప్రైవేట్ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేకుండా వున్నటువంటి ఆయా పాఠశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ జిల్లా నాయకులు శేఖర్, శీను తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని అన్ని వర్గాలప్రజల ఆరాధ్యుడు వై.ఎస్ ఆర్

- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు



మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి గా అన్ని వర్గాల ప్రజల ఆరాధ్యుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి పేద బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. పాల్వంచ బి సి ఎం రోడ్డు లోని బస్టాండుకు ఎదురున గల వైయస్ విగ్రహానికి కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైయస్ జన్మదిన కేకును నాయకులు కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ వైయస్ ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. రైతులకు ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ, పేద ప్రజల వైద్యానికి రెండు లక్షల ఆరోగ్య శ్రీ పథకం, 104,108 సేవలు పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం ఫీజు రియంబర్స్మెంట్, వంటి పథకాలు చేపట్టి పేద ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేశారని కొత్వాల అన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా వై యస్ ఆర్ అడుగుజాడల్లో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజాసేవ చేయాలని కొత్వాల అన్నారు.కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ఆర్టిఐ మెంబర్ బాదర్ల జోషి కుమార్, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ రావు, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఎస్ఏ జలీల్, మహిపతి రామలింగం, కాల్వ భాస్కరరావు, కందుకూరి రాము, కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, బాబు నాయక్, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, మస్నా శ్రీనివాస్, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, వాసు మల్ల సుందర్రావు, దారా చిరంజీవి, మాలోత్ కోటి నాయక్, ధర్మసోత్ ఉపేందర్, ఓలపల్లి రాంబాబు, నరేందర్ రెడ్డి, గంధం నరసింహారావు, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, వాసు మల్ల సోమయ్య, వాసుమల్ల రవి, చెరుకుమిల్లి సూర్య కిరణ్, ఘుడదేశి ప్రభాకర్, బండి నాగరాజు, బానోతు బాలాజీ, జనార్దన్ రెడ్డి, సదాశివ, భోగిని సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## కుషాయిగూడ పిహెచ్ సీ లో బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ మిషన్ ప్రారంభం

- ప్రజలకు అవసరమైనవి విద్య, వైద్యం వీటిని ప్రభుత్వాలు ఉచితంగా ప్రజలకు అందించాలి
- మల్కాజిగిరి ఎంపీ ఈటెల ఉప్పల్ ఎమ్మెల్యే బండారి






మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి
మేడ్చల్ జిల్లా కుషాయిగూడ జమ్మిగడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నూతనంగా ఏర్పాటు చేసిన బ్రెస్ట్ మరియూ సెర్వికల్ క్యాన్సర్ ను గుర్తించే అత్యాధునిక యంత్రాన్ని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష రెడ్డిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటెల రాజేందర్ మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిగ్రస్తున పడ్డ రోగుల బాధలు వర్ణనాతీతం అన్నారు. క్యాన్సర్ వల్ల డబ్బులు, మనిషి పోతారన్నారు. క్యాన్సర్ కు ఇప్పటికీ మందు లేదన్నారు. ఈ క్యాన్సర్ విషయంలో అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. క్యాన్సర్ పట్ల వైద్యులు, నర్సులు, సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. మీ సమస్యలు ఏమి ఉన్నా నాకు చెప్పాలని ఈటెల రాజేందర్ ప్రజలకు సూచించారు. కాలికి ముళ్ళు ఇరిగితే పన్నుతో చికిత్స చేసేవాడే నిజమైన రాజకీయ నాయకుడు అన్నారు. ప్రజలకు అవసరమైనవి విద్య, వైద్యం అని వీటిని ప్రభుత్వాలు ఉచితంగా ప్రజలకు అందించాలని కోరారు. ఆసుపత్రులలో నిరంతరం వైద్యులు, నర్సులు, వైద్య సిబ్బంది ప్రజలకు చేసే సేవ అలాగే కరోనా సమయంలో వారి కృషి ఎంతో గొప్పది అన్నారు. వైద్యో నారాయణ హరి అన్నట్లు, రాబోయే రోజుల్లో వైద్యులకు మంచి రోజులు వస్తాయని ఎంపీ ఈటెల రాజేందర్ ఆశాభావం వ్యక్తం చేశారు. మహిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసి) వారు పిహెచ్ సీకి స్క్రీనింగ్ మిషన్ ను అందజేసారు. డిప్యూటీ డిఎమ్ అండ్ హెచ్ఓ శోభ, మాజీ ఎమ్మెల్యేలు ఎన్ విఎస్ఎస్ ప్రభాకర్ బేతి సుభాష్ రెడ్డి, మాజీ ఏమ్మెల్సీ జనార్దన్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, పియూష్ మిట్టల్, మంకెనా శ్రీనివాస్ రెడ్డి, మహితా డైరెక్టర్ పి. రమేష్ శేఖర్, రెడ్డి, పిహెచ్ సీ ఇంచార్జ్ డాక్టర్ రమాదేవి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, మోహన్ రెడ్డి, చల్ల ప్రభాకర్, రమేష్ యాదవ్, మురళి పంతులు, రేగళ్ల సతీష్ రెడ్డి, రాజిరెడ్డి, ఎస్ ఏ రహీం, పిటల్ల రాజు, యక్కయ్య, మణెమ్మ, శిల్ప రెడ్డి. సత్తమ్మ, మంజుల, వివిధ పార్టీ నాయకులు కార్యకర్తలు డాక్టర్ లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల సంరక్షణ మన అందరి భాద్యత కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

- జిల్లా బాలల సంరక్షణ యూనిట్ ( డి సి పి యు ) సమావేశం.




మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :
భద్రాద్రి కొత్తగూడెంజిల్లా బాలల సంరక్షణ యూనిట్ ( డిసిపియు ) సమావేశాన్ని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధ్యక్షతన మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా ఉండాలని, మారుమూల ప్రాంతాల ప్రజలకు దీనిపై అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని కోళ్ల ఫామ్స్, ఇటుక బట్టీలు మరియు షాపింగ్ మాల్ లో తదితర అన్నిచోట్ల తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. మణుగూరులో నిర్వహిస్తున్న బాలల సంరక్షణ గృహం జిల్లా కేంద్రం కి దూరంగా ఉండటం వలన పర్యవేక్షించడానికి అనువుగా లేదని జిల్లా కేంద్రంలో కొత్తగూడెంలో బాలల సంరక్షణ గృహం ఏర్పాటుకు ప్రణాళికల రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం మణుగూరు లో ఉన్న బాలల సంరక్షణ గృహమును సి డి పి ఓ కార్యాలయంగా మార్చాలని అధికారులనుఆదేశించారు.జిల్లాలోని బాలల సంరక్షణ గృహంలో పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, సంరక్షణ గృహాలలో నెలకొన్న సమస్యలు మరియు వాటి పరిష్కారానికి చేపట్టవలసిన చర్యలపై వారంలోగా సమగ్ర నివేదిక అందించాలని వెంటనే సమస్యలు పరిష్కరిస్తాము అన్నారు.సంరక్షణ గృహాలలో పిల్లల ఆరోగ్య పై శ్రద్ధ చూపించాలని,ఏదైనా పెద్ద ఆరోగ్య సమస్యలు పిల్లలకు ఉంటేతమదృష్టికితీసుకురావాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పిల్లలకు నెలకి ఒకసారి వైద్య పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో బాల్య వివాహాలు అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని పాఠశాలల్లో విద్యార్థినిల హాజరు పర్యవేక్షించాలని ఎవరైతే పది రోజుల కంటే ఎక్కువ సెలవులు ఉన్నాయో అట్టి విద్యార్థినిలను ఆరోగ్య సమస్య లేదా వివాహం ఏమైనా జరిగిందా అని విచారణ చేపట్టాలని అధికారులు ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పిల్లల సంరక్షణ చేపట్టాలని, పిల్లల సంరక్షణ మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు.జిల్లాలో ఎన్ని పోక్సో కేసులు నమోదయ్యాయి,జిల్లా స్థాయి, మండల, గ్రామ స్థాయిలలో నమోదు అయిన కేసుల పూర్తి వివరాలను వారం రోజులలోగా నివేదిక అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ నివేదికల ద్వారా ఏ ప్రాంతంలో అయితే ఎక్కువ పోక్సో కేసు నమోదు అయ్యాయో ఆ ప్రాంతంలో అవగాహన సదస్సులు, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపడతామని కలెక్టర్ అన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ కు వచ్చే ఫిర్యాదుల ను జిల్లా, మండల మరియు గ్రామ స్థాయిలో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా చైల్డ్ హెల్ప్ లైన్ అధికారులు ప్రతి నెల మొదటి వారంలో జిల్లాలోని అన్ని పాఠశాలలు, హాస్టల్స్ ల హెడ్మాస్టర్లు మరియు వార్డెన్ లకు ఫోన్ చేసి పాఠశాలలో ఎవరైనా లైంగిక వేధింపులకు గురి అయ్యారా, ఉపాధ్యాయులు పిల్లలను కొట్టడం వంటి చర్యలకు పాల్పడుతున్నారా అని అడిగి,విద్యార్థుల పూర్తి బాధ్యత హెడ్మాస్టర్ లది మరియు హాస్టల్ వార్డెన్ లదే అని స్పష్టం చేయాలన్నారు. ఎవరైనా అటువంటి చర్యలకు పడితే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పోస్టర్ను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి జయలక్ష్మి , సిపిఓ సంజీవరావు, మహిళా శిశు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి లెనీనా,బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిరా మరియు ఐటీ కోర్ సిఐ రాము సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలందరినీ కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం..

- ఇందిరా మహిళా శక్తి సంబరాలు,
- ఏపీఎం దేవేందర్..




మన ప్రగతి న్యూస్/ హత్నూర:
మహిళలందరినీ కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఏపిఎం దేవేందర్ అన్నారు, మంగళవారంహత్నూర మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాలలో మండల సమాఖ్య సంఘాల అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు, ముందుగా మహిళలందరూ మండల మహిళ సమాఖ్య కార్యాలయం ముందు రంగురంగుల ముగ్గులు, వేసి సంబరాలు జరుపుకున్నారు, అనంతరం ఏపీఎం దేవేందర్, మాట్లాడుతూ, రాబోయే సంవత్సరానికి సాధించబోయే అంశాలపై ప్రణాళికను ఏర్పాటు చేసుకున్నారు, మహిళా సంఘాల్లో లేనట్టి వంటి మహిళలను మహిళా సంఘాలలో వారి పేర్లను నమోదు చేయాలన్నారు, గ్రామాల్లో ఉన్న 60 సంవత్సరాలు నిండిన వృద్ధుల సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు, మండల సమాఖ్య ఆధ్వర్యంలో బస్సులు కొనుగోలు చేసే ఆర్టీసీకి అద్దెకు పెట్టించి ఆదాయం వచ్చే విధంగా చూడాలన్నారు. మహిళలు ను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్షురాలు, కార్యదర్శులు. సీసీలు, మహేష్, కృష్ణయ్య, నాగరాణి, పద్మ వేణి, కల్పన, సావిత్రి, అకౌంటెంట్ నాగమణి, అన్ని గ్రామాల సంఘాల అధ్యక్షురాలు, వివోఏ, లు లో తదితరులు పాల్గొన్నారు,

## దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఆటో ప్రచారం

- దాసరి పాండు సిఐటియు జిల్లా అధ్యక్షులు




మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
భువనగిరి:–రేపు 9వ తేదీన జరుగు దేశవ్యాప్త సమ్మెను కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని సిఐటి జిల్లా అధ్యక్షులు దాసరి పాండు అన్నారు.మంగళవారం రోజున సిఐటియు ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో ఇండస్ట్రీ ఏరియాలో భువనగిరి పట్టణంలో సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ ఆటో ప్రచారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజా కార్మిక వర్గ ప్రయోజనాలను పూర్తిగా విస్మరించిందని,దేశంలో ఉన్న పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఓడియం చేస్తుందని,కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు నాలుగు కోడ్ లు చేసి యాజమాన్యాలకు బానిసలుగా వస్తున్నదని,దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను సంపదను కార్పొరేట్ పెట్టుబడుదాలకు అప్పచెప్పుతున్నదని,అధికారంలోకి వచ్చే ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదని,ఏళ్ల తరబడిగా పనిచేస్తున్న కార్మిక అసంఘటిత కార్మికులకు సమగ్రమైన శాసనం చేయడం లేదని,స్కీం వర్కర్లుగా పనిచేస్తున్న అంగన్వాడి,ఆశ,మధ్యాహ్నం భోజనం లాంటి ఉద్యోగ కార్మికులను పర్మినెంట్ చేయడం లేదని,కనీస వేతనం చెల్లించడం లేదని,కార్మిక వర్గంతో వెట్టి చాకిరి చేసుకుంటున్నారని,ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న ఉద్యోగ కార్మికుల పర్మినెంట్ చేయాలని,కార్మిక చట్టాలు అమలు చేయాలని,కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా కార్మిక విధానాలకు నిరసనగా జరుగుతున్న సమ్మెలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ,నాయకులు నరసింహ,ఐలయ్య,బిక్షపతి,రాములు,కోటయ్య,కొమురయ్య,లక్ష్మయ్య పాల్గొన్నారు.

## గురు పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

- అన్నపూర్ణ ఆర్యవైశ్య సేవా సంస్థాన్ "ఇల్లందకుంట"




మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్
ఆషాడ శుద్ధ పౌర్ణమి గురు పౌర్ణమి ఈనెల 10 రోజును పురస్కరించుకొని ఇల్లంతకుంట ఆర్యవైశ్య సత్రంలో ఉదయం:09:50 నిమిషాలకు సామూహిక శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా వ్రతంలో పాల్గొనే దంపతులు ఈనెల 9వ తేదీన సాయంత్రం:04:00 గంటల వరకు పేర్లు నమోదు చేసుకోగలరు అని ఇల్లందకుంట ఆర్యవైశ్య సత్రం అధ్యక్షుడు కాసం నగేష్ ఒక ప్రకటనలో తెలియజేయడం జరిగింది.

## ప్రతి ఇంట మొక్కలు పెంచడం మానవ మనుగడకు శ్రీరామరక్ష

- పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు



మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ ప్రతి ఇంటిలో మొక్కలు పెంచడం మానవ మనుగడకు శ్రీరామరక్ష అని పాల్వంచ కో–ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పాల్వంచ మండలం పరిధి కిన్నెరసాని లోని ఆశ్రమ పాఠశాలలో కొత్వాల తో పాటు జడ్పీ సీఈవో నాగలక్ష్మి మొక్కలునాటి,వనమహోత్సవాన్ని ప్రారంభించారు.ఈ సంద ర్భంగా కొత్వాల మాట్లాడుతూ రైతులు ఆయిల్ ఫామ్, పండ్ల తోటల పెంపకానికి, ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.చిన్న, సన్న కారు రైతులకు ఉచితంగా మొక్కలు వేయించడం, ఎరువులు, మెయింటెనెన్స్ ఖర్చులు, కూడా ఉపాధి హామీ పథకం ద్వారా ఉన్నాయన్నారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల సూచించారు. జడ్పి సీఈవో నాగలక్ష్మి మాట్లాడుతూ పాల్వంచ మండలం లో వనమహోత్సవం ద్వారా 2025 సంవత్సరం 1,37,400 మొక్కలు నాటాలనే లక్ష్యంతో ఉన్నామని ఈ నెలలోనే ప్లాంటేషన్ పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బరిపటి వాసుదేవరావు, ఎం పీ డీ వో విజయభాస్కర్ రెడ్డి, ఎం.పీ.ఓ చెన్నకేశవులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, చింతా నాగరాజు, ఏపీవో పోరండ్ల రంగ, కార్యదర్శి శ్రీనివాస్, టెక్నికల్ అసిస్టెంట్ సుజాత, సామ్రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్ ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ బుడ్డిలు అందజేత..

- సరోజ ఇండియన్ గ్యాస్ డీలర్ దామోదర్ రావు.



మన ప్రగతి న్యూస్/ముస్తాబాద్
రాజన్న సిరిసిల్ల జిల్లా: ముస్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల పలు పాఠశాలకు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఆదేశాఆనుసారం మధ్యాహ్నం భోజనం వంటసామగ్రిలో భాగంగా వంట చేయుటకు గ్యాస్ బుడ్డీలు వంట చేసే సిబ్బందికి మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి, సరోజ ఇండియన్ గ్యాస్ డీలర్ దామోదర్ రావు వారికి అందజేశారు.ఈ సందర్భంగా వంట సిబ్బంది నరసవ్వ వెంకటవ్వ రాజవ్వ, లక్ష్మిలు హర్షం వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి, సరోజ ఇండియన్ గ్యాస్ డీలర్ దామోదర్ రావు,పాఠశాల ఉపాధ్యాయులు పద్మ మేడం యాదగిరి. వంట సిబ్బంది నరసవ్వ వెంకటవ్వ రాజవ్వ, లక్ష్మిలు పాల్గొన్నారు...

మన ప్రగతి
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
బుధవారం 09 జూలై 2025

## సార్వత్రిక సమ్మెకు తెలంగాణ రైతు సంఘం పూర్తి మద్దతు



**మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:**
కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 9న తలపెట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు వర్ణ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శంకరపట్నం మండల కేంద్రంలో మంగళవారం రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వర్మ వెంకటరెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వర్ణ వెంకటరెడ్డి మాట్లాడుతూ 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లుగా తీసుకు రావడం ద్వారా కార్మికులకు మోడీ సర్కార్ తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. 13 నెలల పాటు రైతులు చేసిన పోరాటం ఫలితంగా కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ జిల్లాలో గీతా భవన్ చౌరస్తా నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ధర్నా లో కార్మిక,వ్యవసాయ కార్మిక,రైతు సంఘాల నేతలు భారీ సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం కార్యదర్శి వెల్మ రాజిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గుండేటి వాసుదేవ్, సహాయ కార్యదర్శి చల్పూరి రాము,జొన్నొత్తుల జనార్దన్ రెడ్డి,తిరుపతి పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగిరావాలి

- సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలిపుతున్నాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :**



కొత్తగూడెం కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను తక్కట్టుపెడుతున్న కేంద్రం తీరుకు నిరసనగా బుధవారం నిర్వహిస్తున్న సార్వత్రిక సమ్మెతో కేంద్రం దిగి రావాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. స్థానిక 'శేషగిరిభవన్' లో అయన మీడియాతో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల హక్కులపై దాడికి పాల్పడోతోందని, ప్రజాస్వామ్య, రాజ్యంగ హక్కులను కాలరాస్తోందని విమర్శించారు. కేంద్రం తీసుకువస్తున్న సంస్కరణలు, చట్టాలు దోపిడీ వర్గాలకు మేలుచేసే విధంగా ఉన్నాయని, కార్మికులు, ప్రజలకోసం కాకుండా కార్పొరేట్ సంస్థలకోసమే పనిచేస్తున్నదని ఆరోపించారు. పోరాటాలు, ప్రాణత్యాగాలతో సాధించుకున్న కార్మిక చట్టాలను, హక్కులను యాజమాన్యాలకు అనుకూలంగా మార్చేందుకు కేంద్రం కుట్రచేస్తోందని, విమ ర్శించారు. ధరలను నియంత్రించ డంలో కేంద్రం విఫలం చెందడంతో పేద, సామాన్య ప్రజలు రెండు పూటలా తినలేని పరిస్థితులు నెలకొన్నాయన్నారు.సమ్మె విజ యవంతంకోసం జిల్లా వ్యాపి తంగా సిపిఐ శ్రేణులు,అనుబంధ కార్మిక, ప్రజాసంఘాలు కృషిచే యాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందులపాలు చేస్తున్న కేంద్రానికి సార్వ త్రికసమ్మె గుణపాఠం కావాలని, సంఘటిత, అసంఘటిత కార్మి కులు, ఉద్యో గులు సమ్మెలో పాల్గొని జయ ప్రదం చేయాలని, ప్రజలు, వ్యాపా రవర్గాలు సమ్మెకు సహకరించా లని సాబీర్ పాషా కోరారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్**
జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో డిసిసి అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కమ్మంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు అదేవిధంగా హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకర రమేష్ మాట్లాడుతూ. వైయస్ఆర్ సేవలు మరువలేనివి అని ప్రజాసేవకు తమ రాజకీయ జీవితాన్ని అంకితం చేసి వారిలో నిస్వార్ధ నిక్కర్సైన నేతల్లో అగ్రగన్యులని ఉచిత విద్య వైద్యం రైతు బాంధవుడు అపర భగీరథుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ఎంతోమంది గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని చెప్పక తప్పదు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట సప్న, పూదరి శివకుమార్ గౌడ్, ఎండి సలీం, పిట్టల రమేష్, పాతకాల అనిల్, దొడ్డే నవీన్, ఆడెపు కిరణ్, పిడుగు భాగ్యలక్ష్మి, యువజన కాంగ్రెస్ నాయకులు ఎండి సజ్జు, పంజాల అజయ్ గౌడ్ రాజకుమార్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా ముదిరాజుల బురుజు మైసమ్మ అమ్మవారి బోనాల పండుగ



**మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి**
ఎల్లారెడ్డి పురపాలకలోని ఏడవ వార్డులో మంగళవారం నాడు ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో బురుజు మైసమ్మ అమ్మవారి బోనాల పండుగ భక్తి శ్రద్ధలతో, సాంప్రదాయ వైభవంతో శోభాయమానంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా సంఘం భవనం ముందు ముదిరాజ్ జెండాను సంఘ నాయకులు గౌరవప్రదంగా ఆవిష్కరించారు, ఇది సంఘం ఐక్యతకు, సాంస్కృతిక వారసత్వానికి నిదర్శనంగా నిలిచింది. అనంతరం పండుగలో భాగంగా, మహిళలు సాంప్రదాయ హంగులతో అలంకరించిన బోనాలను సిద్ధం చేసి, ఉపవాస దీక్షతో అమ్మవారికి భక్తి పూర్వకంగా. రంగురంగుల పుష్పాలతో, మైసమ్మ అమ్మవారి ప్రతిమను అలంకరించి, నైవేద్యాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. డీజే సంగీతం, దప్పుల చప్పులతో, సాంప్రదాయ చప్పట్ల లయలతో వాతావరణం ఉత్సవమయంగా మారింది. యువత, పెద్దలు, చిన్నారులు ఉత్సాహంగా నృత్యాలు చేస్తూ, సంఘం సభ్యుల సమైక్యతను, సాంస్కృతిక ఉత్సాహాన్ని చాటిచెప్పారు. ఈ బోనాల పండుగ ఎల్లారెడ్డి ప్రజల సాంప్రదాయ విలువలను, ఆధ్యాత్మిక భక్తిని ప్రతిబింబిస్తూ, సంఘం సభ్యుల మధ్య బంధాన్ని మరింత బలోపేతం చేసింది. ఈ వేడుక స్థానికులకు ఆనందం, సామరస్యం, సాంస్కృతిక గౌరవాన్ని అందించిన అద్భుత క్షణంగా నిలిచింది. కార్యక్రమంలో ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్, ఎల్లారెడ్డి సంఘం అధ్యక్షుడు కోర్న నారాయణ, మాజీ పురపాలక ఛైర్మన్ సత్యనారాయణ, సంఘం నాయకులు ప్యాలాల రాములు, కిష్టయ్య, సాయిలు, నర్సింలు, సత్యం, భూమయ్య, పోచయ్య, లక్ష్మణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణ..పరిసరాల పరిశుభ్రత వల్ల సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చు...

- పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి.
- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్..




**మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్**
జమ్మికుంట నీరు నిల్వ ఉన్న దోమ తన అండాలను విడుదల చేసి దోమల పెరుగుదల చేస్తుందని, దానిని నివారించడానికి మున్సిపాలిటీ పరిధిలోని హరితనగర్ లో మంగళవారం మున్సిపల్ సిబ్బందితో కలిసి 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా ఆయిల్ బాల్స్ నీటిలో విడుదల చేయడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ రానున్న వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఈ ఆయిల్ బాల్స్ దోమ గుడ్లను ఎదగకుండా పూర్తిగా నిర్మూలిస్తుందన్నారు. జూన్ 2నుండి ప్రారంభమైన 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో ప్రతి రోజు ఒక కార్యక్రమం చొప్పున మున్సిపాలిటీ మార్పు అభివృద్ధి వైపు అనే నినాదంతో ముందుకు అడుగులు వేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఓపెన్ ప్లాట్లలో చెత్త చెదరలతో ఉన్నందున వారికి పలుమార్లు నోటీసులు ఇచ్చామని, వారి ప్లాట్లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పలుమార్లు తెలిపామన్నారు. అయిన పట్టించుకోని వారి ప్లాట్లను మున్సిపల్ పరంగా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో మున్సిపల్ ఏఈ, టౌన్ ప్లానింగ్ అధికారులు తిరుగుతూ ఎక్కడైతే రోడ్లు, డ్రైన్ అవసరం ఉన్నాయో వాటి వివరాలు సేకరించారని, వాటిని డీఎంఏ దృష్టికి తీసుకెళ్లడం జరిగినట్లు ఆయన తెలిపారు. బహుశా ఇంకో 15-20 రోజులలో నిధులు మంజూరు కావొచ్చని, నిధులు మంజూరు కాగానే వార్డులలో అవసరమయ్యే పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, ప్రజా ప్రతినిధులు సాయిని రవి, శ్రీపతి నరేష్, పిట్టల రమేష్, మున్సిపల్ సిబ్బంది మున్సిపల్ జవాన్లు, పరిశుధ్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## బోనాల పండుగను విజయవంతం చేద్దాం

**మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ఈనెల 20న నిర్వహించనున్న శ్రీ శ్రీ ముత్యాల పోచమ్మ బోనాల పండుగను కుల సంఘాలు, ఆలయం కమిటీ పరస్పర సహకారంతో విజయవంతం చేద్దామని ఆలయ కమిటీ సభ్యులు తీర్మానించారు. సోమవారం రాత్రి ఆలయంలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి పాండ్రే వినోద్ ఆధ్వర్యంలో వివిధ కుల సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈనెల 20న నిర్వహించనున్న బోనాల పండుగ ఏర్పట్ల గురించి చర్చించారు. ప్రతి ఏడాదిలాగే ఆలయంలో లైటింగ్స్ తో సుందరీకరణ చేయడం, పట్టణంలోని అన్ని వార్డులలో కాషాయపు జెండాలు ఏర్పాటు చెయ్యాలని, ఇంటింటి నుంచి వచ్చే బోనాల స్వాగతానికి సిరిసిల్ల దప్పులు వంటి అన్ని ఏర్పాట్లు చేయాలని చర్చించారు. బోనాల పండుగకు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు కు ఆహ్వాన పత్రిక అందజేయడంతో పాటు గా డివిజన్ స్థాయి మండల స్థాయి అధికారులకు, ఆలయ కమిటీ సభ్యులకు సమాచారం అందజేసి ఆహ్వానించాలని నిర్ణయించారు. కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, పప్పు వెంకటి, లక్ష్మణ్, ముత్తిరామప్ప, సత్తయ్య, తిరుపతి, ప్రశాంత్ గౌడ్, మహేష్, సాయిప్రసాద్, బజరంగ్దళ్ విహెచ్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి



**మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి:**
ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.యస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ సందర్భంగా నేతాజీ విగ్రహం ముందు వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆ పార్టీ నేతలు తడక వెంకటేష్ ,భారత లవకుమార్ ,కొట్టం కరుణాకర్ రెడ్డి, గ్యార సందీప్, కొమ్ము లక్ష్మణ్, నల్ల నాగేష్, కీర్తి సంజయ్, ఎజాజ్, శ్రీకాంత్, నవీన్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన గూడూరు హై స్కూల్ విద్యార్థిని కౌడే శ్రీహిత

**మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి**




యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2024- 25 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదివిన శ్రీహిత ఇటీవల ప్రకటించిన ఎస్ ఎస్ సి ఫలితాలలో ప్రభుత్వ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లాలో మొదటి స్థానం సాధించింది.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జూన్ 2 న జిల్లా కలెక్టరేట్ లో జరిగిన కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి మరియు జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా సైకిల్ అందుకోవడం జరిగింది.ఇటీవల ప్రకటించిన బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గూడూరులో అభినందన సభ నిర్వహించడం జరిగింది.ఈ సభలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బాల రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన,గుణాత్మకమైన నాణ్యమైన విద్య అందుతుందని,దాన్ని సద్వినియోగం చేసుకోవాలని,ప్రభుత్వ పాఠశాలలే ప్రగతి సోపానాలని తెలియజేశారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయ బృందం బాసర త్రిబుల్ ఐటీ లో సీటు సాధించిన కౌడే శ్రీహితకు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.నర్సిరెడ్డి,డి.జ్యోతి, కె.విద్యుల్లత,ముక్కెర్ల యాదయ్య,వి. శ్రీనివాసులు ,ఎం.ఉమ ,బి.అశోక్ రెడ్డి, టీ.పురుషోత్తం రెడ్డి,ఎస్.కుమారస్వామి ,ఉదయశ్రీ ,బాపురాజు,శశికళ,అనిత, రాజేశ్వరి,మనోహారీ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ ర్ కి ఘన నివాళి



**మన ప్రగతి న్యూస్/ఆత్మకూరు:**
దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఆత్మకూరులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ వైయస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయాయి అన్నారు.ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఉచిత విద్య,ఏకకాలంలో రైతుల రుణమాఫీ ఇందిరమ్మ గృహ నిర్మాణం వంటి వృద్ధులు వికలాంగులకు పెన్షన్లు వంటి అనేక సంక్షేమ పథకాలు ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఘనత వైయస్సార్ కి దక్కిందన్నారు.కార్యకర్తలు ఆయన ఆశయాలను కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పర్వతగిరి రాజు,నాగిల్లి సామెల్, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెట్స్ పరికరాల వాసు, బరుపట్ల కిరీటి, ఆత్మకూరు పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి వెల్ద వెంకటేశ్వర్లు,ఫ్యాక్స్ డైరెక్టర్ రేవూరి జయపాల్ రెడ్డి వరంగల్ ఏఎంసి మాజీ డైరెక్టర్ జిన్న వెంకటరమణారెడ్డి, మండలయూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తనుగుల సందీప్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్య కుమారస్వామి (నెంబర్) మత్స్య పారిశ్రామిక సంఘం చైర్మన్ గుండెబోయిన బిక్షపతి,నాయకులు వడ్డేపల్లి ప్రసాద్,తాళ్ల కిరణ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ హిల్స్ కాలనీలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం ఘనంగా



**మన ప్రగతి న్యూస్/ ఉప్పల్ ప్రతినిధి:**
శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవం ఉప్పల్ హిల్స్ కాలనీలో మంగళవారం వైభవంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అమ్మవారి కళ్యాణం అనంతరం, పరమేశ్వర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీవాసులతో కలిసి సామూహికంగా కళ్యాణోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆయన, దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కుమార్ స్వామి, అబ్బయ్య, మంగ సుధాకర్, నరసింహ గౌడ్, రామచందర్, శంకర్ నాయక్, రాజ్ కుమార్, కొమురయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. భక్తుల నిండిన ఈ మహోత్సవం ఆధ్యాత్మికతతో నిండిపోయింది.

Printed published and owned by medaraboina srinivas Gangaputra street, Nersampet, Dist:Warangal, Telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.rni, TEL.TEL/2014/56375

## ప్రజా సంక్షేమ పితామహుడు వైఎస్ రాజశేఖరరెడ్డి



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వైద్యుడిగా సేవలు ప్రారంభించి ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఒక రూపాయికే వైద్యం అందించి పేద ప్రజలకు వైద్యం అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి. 1978 లో రాజకీయాల్లో ప్రవేశించి ఎమ్మెల్యేగా,ఎంపీగా, ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందారు. పీపుల్స్ లీడర్ గా పేరుగాంచారు. జనహక్కులకోసం అతను నియమించిన విధానం, ప్రజలకు అన్ని సమయాల్లో అందుబాటులో ఉండటం ప్రజాదరణకు పునాది వేసింది.1999%-%2004లో ఆంధ్రప్రదేశ్ లీడర్ ఆఫ్ అపోజిషన్‌గా ఎంతో చురుకైన పాత్ర పోషించి పాదయాత్ర ద్వారా కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు.2004లో మొదటి సారి సీఎంగా బాధ్యత తీసుకున్నారు. ఈ సమయంలో పాదయాత్ర ద్వారా తెలుసుకున్న ప్రజా సమస్యలపై ఆయన దృష్టి సారించారు, ప్రజా సంక్షేమం పట్ల ఆయన నిబద్ధతతో, అకుంఠిత దీక్షతో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అమలు చేసి ప్రజా బంధువు అయ్యారు, అందులో భాగంగానే, రైతుల సంక్షేమం వంటి పథకాలతో ప్రజాసేవకు ప్రాధాన్యత ఇచ్చారు.ఫ్రీ ఎలక్ట్రిసిటీ రైతులకు మొదటే రోజు నుంచి రాజీవ్ ఆరోగ్యశ్రీ మెడికల్ స్కీం, ఇందిరమ్మ హౌసింగ్, పింఛన్ల పెంపు, ఫీ రీయంబర్స్మెంట్, 108, మొదలైన పలు గొప్ప సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశారని అన్నారు.వైఎస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్న సమయంలోనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరిపిన శాంతి దూత కూడా ఆ మహానేతనే అని గుర్తు చేసుకున్నారు.ఎంతో గొప్పగా సంక్షేమాన్ని అందించి, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, పీపుల్స్ లీడర్ గా గుర్తింపు పొందిన ఆ మహా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జీవితం అందరికీ ఆదర్శం, కాంగ్రెస్ పార్టీ పక్షాన ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని అన్నారు.

## ఘనంగా వైయస్సార్ 76 వ జయంతి వేడుకలు



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ జి ఆర్ రెడ్డి నగర్ ఎన్ టి ఆర్ విగ్రహం కూడలి లో మంగళవారం డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దివాంగత నేత తరాలు మారిన మరుపురాని మహానేత తెలుగు రాష్ట్రాల గుండె చప్పుడు అయిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 16వ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి 76 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. సందర్భంగా వారి చిత్ర పటానికి పువ్వులు మల వేసి ఘన నివాళులు అరిపించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజశేఖర్ రెడ్డి చేసిన ఎన్నో సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో ఏ ఎస్ రావు నగర్ డివిజన్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కేశెట్టి ప్రసాద్, సీనియర్ నాయకులు, కొత్తఅంజిరెడ్డి, బొజ్జ రాఘవ రెడ్డి, పజ్జూరి పావనిమణిపాల్ రెడ్డి, సుంకు శ్రీకాంత్ రెడ్డి, పాకాల రాజన్న, పెద్ద శ్రీనివాస్, పెద్ది నాగరాజు, అల్లూరయ్య, తాడూరి అనిల్ కుమార్, భద్ర గామా నరసింహ, మామిడి శ్రీనివాస్, తాళ్లపల్లి సందీప్ గౌడ్, సింగం కిరణ్, శ్రీనివాస్, పొన్నాల రమేష్ చారి, యు స్వామి, సాహిబ్, సలీం, పీరా, దస్తగిరి, రహమతుల్లా, ఇబ్రహీం, ఎల్లేశా, అల్లా బక్షి అక్బర్, ముత్తు, నరసింహ, హుస్సేన్, ఎస్ఏ సత్తార్, సుభాని, ఎస్ ఏం సుభాన్, తడూరి ఉషారాణి, పద్మ గౌడ్, రాణి, విజయలక్ష్మి, పద్మ, తదితరులు

## నేటి సమ్మెను జయప్రదం చేయండి

- **టి పి ఎఫ్ కరీంనగర్ జిల్లా కమిటీ ప్రధానకార్యదర్శి**
- **అయిందాల అంజన్న**

మన ప్రగతి న్యూస్ /వీణవంక




వీణవంక దేశవ్యాప్తంగా చేపట్టబోయే సార్వత్రిక ఒక్క రోజు సమ్మెను కార్మిక , కర్షక వర్గం జయప్రదం చేయా లని , తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ జిల్లా కమిటీ కోరుతున్నది . మోడీ ప్రభుత్వం ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లా విభజించి , కార్మికుల న్యాయమైన చట్టాలకు తూట్లు పొడిచారు. దీనికి నిరసనగా నేడు జరగబోవు కార్మిక కుల ఒక్కరోజు మెరుపు సమ్మెకు పిలుపునివ్వడం జరిగింది.ఇది మంచి పరిణామం, దీనికి తెలంగాణ ప్రజా ఫ్రంట్ కరీంనగర్ కమిటీ సంఘీభావం తెలుపు తూ పిలుపునిస్తున్నాం. ఒక్కరోజు సమ్మెలకు ఇప్పటి కైనా ముగింపు పలకాలని సమ్మెలు సుదీర్ఘ సమ్మెల కు మార్గం కావాలని స్పష్టం చేస్తున్నాము .దేశవ్యాప్తంగా అశేష సంఘటిత , అసంఘటిత రంగ కార్మికుల న్యాయమైన కోరికల సాధనకు ఈ సమ్మె నిలబడాలి. పెట్టుబడిదారీ వ్యవస్థకు నేడు చేపట్టబోయే సమ్మె శాశ్వత ముగింపుగా నిలిచేలా కార్మిక సంఘాలు మార్గ నిర్దేశం చేయాలని కోరుతున్నాం . అప్పుడు మాత్రమే కార్మిక వర్గానికి , కార్మిక చట్టాలకు బలం చేకూరుతుందని కార్మిక రాజ్య స్థాపన వైపు అడుగు లు, వేసిన వాళ్ళం అవుతామని తెలంగాణ ప్రజా ఫ్రంట్ భావిస్తున్నది. అన్ని వర్గాల కార్మికులు ,కర్షకులు సమ్మెలో పాలుగొని సమ్మెను విజయవంతంగా నడిపించాలని, భాగస్వాములు పాల్గొన్నారు.

# మానుకోట రూపురేఖలు మార్చేస్తా....!!






- **దేశంలో ప్రజల గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్.**
- **మానుకోట నియోజకవర్గంలో 400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**
- **ఇందిరమ్మ ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉంది.**
- **పర్వతగిరి సోమ్లా తండాలో 100 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**
- **ఈనెల 12 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కోటి మంది డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి కోటీశ్వరులను చేస్తాం.**
- **స్థానిక సంస్థల ఎన్నికల్లో, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ డిపాజిట్ దక్కదు.**
- **కేసముద్రం బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వెల్లడి.**

మన ప్రగతి న్యూస్, కేసముద్రం,మహబూబాబాద్ జిల్లా(ప్రతినిధి):

రాష్ట్రంలో ప్రజలు ఏర్పాటు చేసుకున్న ఇందిరమ్మ ప్రజాపాలన ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని గత ప్రభుత్వం చేసిన అప్పులను కడుతూనే ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం మహబూబాబాద్ మండలం పర్వతగిరి సోమ్లా తండ గ్రామపంచాయతీలో 100 కోట్ల అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రోడ్డు భవనాల శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,గిరిజన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క,దేవాదాయ అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్ పాల్గొన్నారు.ఈసందర్భంగా కేసముద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్ర మార్క మాట్లాడుతూ మానుకోట నియోజకవర్గంలో 400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామని, ఈనెల 12 నుంచి ద్వాక్రా మహిళలకు రాష్ట్ర వ్యాప్తంగా ద్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించి ఒక ఉత్సవంలా నిర్వహిస్తామని,అదేవిదంగా నిరుద్యోగ యువత కోసం 8 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం ఉత్సవంలా చేపడుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఈ దేశంలో అందరి గురించి ఆలోచించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని,చేయి గుర్తును,ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకుని కాపాడాలని డిప్యూటీ సీఎం పిలుపునిచ్చారు.రాష్ట్రంలోని ప్రతి కుటుంబం క్షేమంగా సంతోషంగా ఉండాలన్న ఆకాంక్షతో లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో లెక్క లేనన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఇందిరమ్మ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యావత్ క్యాబినెట్ 18 గంటల పాటు రాష్ట్ర సంక్షేమం కోసం విరామం లేకుండా పనిచేస్తున్నారని వివరించారు. రూపాయి రూపాయి పోగుచేసి ప్రజల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 1.12 కోట్ల కుటుంబాలు ఉండగా 90 లక్షల పైగా కుటుంబాలకు ఏదో ఒక సంక్షేమ కార్యక్రమం అందుతుందని తెలిపారు. తెలంగాణ రైజింగ్ దేశంలోనే తెలంగాణ మోడల్ గా ఉండాలని,దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు చూసి వెళ్లేలా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని వివరించారు. పంటలు పండించే రైతులకు రైతు భరోసా,బ్యాంకుల్లో రుణాలు తెచ్చుకుని సాగు చేస్తున్న రైతులకు రైతు రుణమాఫీ,పిల్లలు చదువుకునేందుకు రెసిడెన్షియల్ పాఠశాలలు, ఇంకా బాగా చదువుకుంటాం అనుకునే వారి కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకం, ఇంట్లో పెద్దలు ఉంటే చేయూత పథకం కింద పెన్షన్, ఇంటిల్లిపాది తినేందుకు సన్న బియ్యం,వంట చేసుకోవడానికి 500 రూపాయలకే గ్యాస్, ఆరోగ్యం బాగా లేకపోతే 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద ఉచిత వైద్యం,పనిచేసే శక్తి ఉంటే ఉపాధి హామీ పథకం కింద పని,చదువుకొని ప్రతిభ ఉంటే పబ్లిక్ సర్వీస్ కమిషన్ను ప్రక్షాళన చేసి 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసామని తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగాలు దక్కని వారికోసం రాజీవ్ యువ వికాసం పేరిట 8000 కోట్లతో స్వయం ఉపాధి పథకం,మహిళలు ప్రయాణించేందుకు ఉచితంగా ఆర్టీసీ బస్సు రవాణా సౌకర్యం, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు వడ్డీ లేని రుణాలు ఇలా పుట్టిన బిడ్డనుంచి వృద్ధుడి వరకు ఏదో ఒక పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వివరించారు. రాష్ట్రంలోని ఏ ఒక్కరిని వదలకుండా ప్రజా ప్రభుత్వం గుండెల్లో పెట్టుకొని చూసుకుంటుందని వివరించారు.

# నేటి నుండి ప్రారంభమయ్యే మెగా ఆధార్ క్యాంపును సద్వినియోగం పరుచుకోవాలి

- **మెగా ఆధార్ క్యాంప్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి కలెక్టర్ : జితేష్ వి పాటిల్.**

మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆధార్ కార్డులో అవసరమైన వివరాల సవరణలు చేసుకునేందుకు ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మేగా ఆధార్ క్యాంపును సద్వినియోగపరుచుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు జూలై నేడు రేపు 9,10 తేదీల్లో కలెక్టర్ కార్యాలయం లో ఈ క్యాంపులు నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఆధార్ క్యాంపు లకు విచ్చేసే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేకం గా కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల సందేహాలు మరియు ఆధార్ కార్డుల సవర ణకు తగిన సిబ్బందిని అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకు న్నామని అన్నారు. కావున ప్రజలు ఆధార్ కార్డులో తప్పులున్న వారు, కొత్త సమాచారం జత చేయాలనుకునే వారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించా రు.ఈ ఆధార్ క్యాంపులో పలు సేవలు అందుబాటులో ఉంటాయ న్నారు.వాటిలో పేరు మార్పు లేదా సవరణ, పుట్టిన తేది సవరణ, లింగం మార్పు, చిరునామా సవ రణ, మొబైల్ నంబర్ అప్డేట్, ఫోటో అప్డేట్, బయోమెట్రిక్ అప్డే ట్, తల్లిదండ్రుల పేర్లను జోడిం చడం వంటి సేవలు ఉన్నాయి అని తెలిపారు. ప్రత్యేకంగా 5 నుండి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివ రాలు తప్పనిసరిగానవీకరించాల్సి ఉంటుందన్నారు.అలాగే 0 నుండి 5 సంవత్సరాల పిల్లల ఆధార్‌లో తల్లిదండ్రుల పేర్లను జతచేసే అవ కాశం కూడా ఈ క్యాంపులో కల్పిం చనున్నట్లు కలెక్టర్ తెలిపారు.కొన్ని వివరాలు ఆన్‌లైన్ ద్వారా అప్డేట్ చేయవచ్చు, మరికొన్ని మాత్రం ఆధార్ సేవా కేంద్రం నుంచే చేయాల్సి ఉంటుందని, ఉదాహర ణకు, చిరునామా మార్పు ఆన్ లైన్‌లో సాధ్యపడుతుంది కానీ మొబైల్ నంబర్ లేదా పుట్టిన తేది సవరణ వంటి సేవలు కేవలం ఆధార్ సేవా కేంద్రాల్లోనే చేయాలి. కొన్ని సవరణలకు జీవితంలో ఒక్కసారే అవకాశం ఉంటుందని అయన స్పష్టం చేశారు. రాష్ట్ర స్థాయి బృందం ఈ కేంద్రంలో అందుబాటులో ఉన్నందున దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆధార్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందని కలెక్టర్ తెలిపారు. కావున ఆధార్ డేటాలో ఏవైనా సవరణలు చేయించుకో వాలను కుంటున్న జిల్లావాసులు తప్పక ఈ మేగా ఆధార్ క్యాంపులను సందర్శించాలని, నవీకరణకు లేదా సవరణకు అవసరమైన పత్రాలను తీసుకువచ్చి తమ వివరాలను నవీకరణ చేసుకో వాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కోరారు.

# శాసనసభ్యులు మదన్మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలు

మన ప్రగతి న్యూస్ /ఎల్లారెడ్డి



ఎల్లారెడ్డికామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంగం కన్వీనర్, ఆమ్ ఆద్మీ పార్టీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు సత్యం సిద్దార్థ్ రాజ్ కప్ప మంగళవారం ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో గత పాలకులు 20 సంవత్సరాలుగా చెయ్యని అభివృద్ధి ఎమ్మెల్యే 18 నెలలో చేసి చూపించడం జరిగింది. రాష్ట్రం లో ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నప్పటికీ మరో మూడు కోట్ల 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయించి ప్రత్యేక శ్రద్ధతో ఎమ్మెల్యే ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం పూర్తయ్యే వరకు నిరంతరం కృషి చేయడం జరిగిందన్నారు.నిధులు తీసుకురావడమే కాకుండా పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పర్యవేక్షించడం ఎక్కడైనా చిన్న చిన్న లోపాలు తలెత్తితే సరిదిద్దడం వల్లనే సకాలంలో ఎల్లారెడ్డి బస్టాండ్ నిర్మాణం జరిగిందని వారు అన్నారు. కండ్ల ముందు ఇంత అభివృద్ధి జరుగుతున్న తరుణంలో గ్రామస్థాయిలో అభివృద్ధి ఎమ్మెల్యే కష్టపడుతున్న తీరును చర్చించుకుంటున్న సందర్భాల్లో కాంగ్రెస్ పార్టీలోకి రావడం అదృష్టంగా భావిస్తున్నామని ప్రకటించారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది. ప్రతి నిరుపేద ముందుకు వచ్చి ఇల్లు నిర్మాణం చేసుకుంటానంటే తక్షణమే ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలు నిర్మించినసిసి రోడ్లతో కళకళలాడుతున్నాయని వారి ఈ సందర్భంగా గుర్తు చేశారు.గతంలో ఎన్నడు లేని విధంగా 50 కోట్ల నిధులతో గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం జరిగింది. వేసవికాలం రాకముందే ముందు చూపుతో ఎమ్మెల్యే మద న్ మోహన్ రావు ప్రతి ఒక్క గ్రామంలో బోర్లు వేసి త్రాగు నీటి సమస్యను తీర్చారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగిందని వారు అన్నారు.

## ఎమ్మెల్యే నీ కలిసిన చక్రిపురం కాలనీ నూతన కార్యవర్గం



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

చర్లపల్లి డివిజన్ చక్రిపురం కాలనీ లో చక్రిపురం సంక్షేమ సంఘం ఎన్నికలలో అధ్యక్షులుగా గద్దల పాండు ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా సోమసాని అశోక్ ఎన్నికయ్యారు. మంగళవారం సైనిక్ పూరి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని డ్రైనేజీ సమస్య మరియు రోడ్డు సమస్య ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నూతన గా ఎన్నిక అయిన కమిటీ ని శాలవా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాఘవ రెడ్డి, ఉపాధ్యక్షులుగా కొండారెడ్డి, లాల్ సింగ్, సంయుక్త కార్యదర్శులు బి. భాస్కర్ రెడ్డి, ఎర్రయ్య, కోశాధికారి జగన్మోహన్ రెడ్డి, ఉప కోశాధికారి యాకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీలు ఎం. చంద్ర రెడ్డి వి. బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి పట్టణం, ఐకేపీ సెంటర్ లో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, జిల్లా గ్రామీణభివృద్ధి సంస్థ సత్తుపల్లి మండలం మహిళా సమఖ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో ముఖ్య అతిధిగా పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి.ఈ భూ ప్రపంచంలో మహిళలను మించిన శక్తి లేదని, భూదేవికి మించిన సహనం ఏ శక్తికి లేదని ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో మహిళలను ఉద్దేశించి తెలియజేసిన ఎమ్మెల్యే రాగమయి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళల కోసం ప్రత్యేకంగా వడ్డీ లేని డ్వాక్రా రుణాలు అందించారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో కోటి మంది మహిళలు కోటీశ్వరులు చేయటమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలియజేసిన ఎమ్మెల్యే డా. మట్టా రాగమయిదయానంద్. డ్వాక్రా రుణాలను తీసుకున్న వారికి నచ్చిన విధంగా, మార్కెట్ అనుసారం ఒక యూనిట్ ఏర్పాటు చేసుకొని ఎవరి కాళ్ళ మీద వారు కష్టపడి నిజాయితీగా వ్యాపారం చేసుకుంటూ వారి కుటుంబ సభ్యులకు సంతోషంగా ఆర్థికంగా ఎదగాలని మహిళలకు సూచించారు. గ్రామాల్లో గ్రామ దీపికల కష్టం ఎంతో ఉంటుందని వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ సత్తుపల్లి నియోజకవర్గంలో మహిళలకు అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం తరుపున, స్థానిక ఎమ్మెల్యే గా అందుబాటులో వుంటూ పూర్తి సహాయసహకారాలు అందిస్తాము అని తెలియజేసిన ఎమ్మెల్యే డా. మట్టా.రాగమయి దయానంద్ ఈ కార్యక్రమం లో ఎం ఆర్ ఓ, ఎం ఇ ఓ,సి డి పి ఓ, సత్తుపల్లి ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్,ఆర్ ఐ, ఏపీఎం, సి సి, గ్రామదీపికలు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## వెంచర్ల అభివృద్ధి పేరిట గీత కార్మికుల పొట్ట కొట్టొద్దు



మన ప్రగతి న్యూస్/ మేడ్చల్, మేడిపల్లి:

వెంచర్ల అభివృద్ధి పేరిట తాటి చెట్లను కూల్చివేసి గీత కార్మికుల పొట్ట కొట్టొద్దని మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ కొర్రెముల రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 311, 312, 313, 324,326 పి,327 పి లో దాదాపు 12 ఎకరాల్లో హెచ్ఎండిఎ లేఔట్ చేస్తున్న నిర్వహకులు కొర్రెముల గీత కార్మిక సంఘానికి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా 85 తాటి చెట్లను తొలగించినందుకు గీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరవధిక నిరాహార దీక్షలు చేపట్టారు. మంగళవారం దీక్షా శిబిరానికి మద్ధతుగా మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై మాట్లాడుతూ..ఎక్సైజ్ శాఖ నుంచి అనుమతి తో పాటు జిల్లా కలెక్టర్ నుంచి ఎన్ఓసి తీసుకున్నప్పటికీ గీత కార్మిక సంఘం తీర్మానం తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. తాటి చెట్లను తొలగించేందుకు ఒక్కో చెట్టుకు దాదాపు రూ.897 వందల చొప్పున 85 చెట్లకు సుమారు రూ. 80 వేలు సంఘానికి చెల్లించడం సరైన పద్ధతి కాదన్నారు. తాతలనాటి నుండి 85 తాటి చెట్లను నమ్ముకొని 300 పైగా కుటుంబాలు జీవనం పొందుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్, పల్లె బాబు రావు గౌడ్, దేశం బాలరాజ్ గౌడ్, కుర్ర విగ్నేశ్వర్ గౌడ్,అనిల్ గౌడ్, కట్ట దర్శన గౌడ్, భాస్కర్ గౌడ్, నగేష్ గౌడ్, వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది

- ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్



మన ప్రగతి న్యూస్/ఏన్కూర్:

రైతుల అభివృద్ధే ప్రభుత్వానికి ప్రధాన లక్ష్యమని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఏన్కూర్ రైతు వేదికలో జరిగిన విత్తనాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి నరసింహారావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. జాతీయ ఆహార భద్రత మిషన్ (ఎన్ ఎఫ్ ఎస్ ఎన్ ఎం) క్రింద కందులు,మినుములు విత్తనాలను చిరు సంచుల రూపంలో 20 మంది రైతులకు ఎమ్మెల్యే చేతులమీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విత్తనాలను రైతులు శ్రద్ధగా పండించాలి. దాని ఫలితంగా వచ్చిన దిగుబడిలో భాగాన్ని విత్తనాలుగా తయారుచేసి ఇతర రైతులకు పంచితే విత్తనాభివృద్ధికి తోడ్పడినవారవుతారు అని అన్నారు.అలాగే ప్రభుత్వం రైతులకు పంట పెట్టుబడి సహాయాన్ని అందించిందని, అందువల్ల ఆ నిధులను సద్వినియోగం చేసుకొని లాభదాయకమైన వ్యవసాయం చేయాలని సూచించారు.అనంతరం ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ శీతల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై.యస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, నాయకులు మేడ ధర్మారావు, లచ్చిరాం నాయక్, మాలోత్ నరసింహారావు, చందమామ నరసింహారావు,మాదినేని లెనిన్, నిమ్మల నాగేశ్వరరావు,అజ్మీర సురేష్,నాగరాజు, పంతగాని నరేష్, సాయి రోహిత్, వ్యవసాయ విస్తారణ అధికారులు లహరి,బాలకృష్ణ,శ్రీకాంత్,నవ్య,భవ్య, రైతులు పాల్గొన్నారు.

## సీతారామచంద్రస్వామి ఆలయ అభివృద్ధిపై కమిటీ సమావేశం



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

ఇల్లంతకుంట సీతారామచంద్రస్వామి దేవస్థానము నందు ఆలయ కమిటి చైర్మెన్ ఇంగిలే రామారావు అధ్యక్షతన సదరు దేవస్థాన కార్యనిర్వహణాధికారి కె. సుధాకర్ ఆధ్వర్యంలో సాధారణ సమావేశము నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో దేవస్థానమునందు చేయవలసిన పలు అభివృద్ధి పనులపై చర్చించడం జరిగినది. కాగా, కమిటి చైర్మెన్ ఇంగిలే రామారావు ఆలయములో భక్తుల సౌకర్యార్థం మినరల్ వాటర్ సప్లై, టూరిజం గదులు మరమత్తు, రూర్బన్ పథకం ద్వారా నిర్మించిన షాపింగ్ కాంప్లెక్స్ గదుల ప్రారంభం మరియు ఆలయము లోపల అసంపూర్తిగా ఉన్న సైడ్ డ్రైన్ నిర్మాణం మరియు కొత్తపల్లి క్రాస్ రోడ్ దగ్గర ఆర్చి గేటు నిర్మాణము గురించి సంభందిత దేవాదాయ శాఖ అధికారులకు తగు లేఖలు పంపవలసినదిగా పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు రవికిరణ్, పరమేశ్వర్, శ్రీనివాస్, కిషన్ రెడ్డి, రాజేందర్, చిరంజీవి, మల్లేష్, రాంరెడ్డి, గోపాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధూకర్ రెడ్డి, తిరుపతి రెడ్డి, నాగరాజు మరియు దేవస్థాన అర్చకులు-సిబ్బంది శ్రీ శేషం వంశీధరాచార్యులు, శ్రీ మడికొండ నవీన్ శర్మ, మోహన్, మల్లారెడ్డి, సురేందర్ రావు, ప్రవీణ్, రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వైద్యుల క్లినిక్ లపై అధికారుల దాడులు





మన ప్రగతి న్యూస్/శంకరపట్నం:

శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామంలో అనుమతులు లేకుండా రెండు క్లినిక్ లపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ శ్రీనివాస్ యాగ్గన్న ఆధ్వర్యంలో అధికారులు దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో క్లినిక్ లోవైద్య అర్హతలు,లైసెన్స్ లేకుండా సంధ్య క్లినిక్ నిర్వహకుడు బోయిని అంజయ్య,పేరు లేని క్లినిక్ నిర్వాహకుడు కారుకురి ప్రభాకర్ క్లినిక్ లలో ప్రెస్క్రిప్షన్లు రాయడం,అల్లోపతి మందులు, యాంటీబయాటిక్, స్టెరాయిడ్స్, పెయిన్ కిల్లర్స్ ఇంజక్షన్లు ఇవ్వడంతో పాటు క్లినిక్ లో ఇన్ పేషెంట్ బెడ్లను నడుపుతున్నట్లు అధికారులు గుర్తించారు.అర్హత లేకుండా అల్లోపతి వైద్యం చేస్తే ఎన్ఎంసి చట్టం 34,54 ప్రకారం 1 సంవత్సరం జైలు శిక్ష లేదా రూ.5 లక్షలు జరిమానా విధించబడుతుందన్నారు. వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమడుతున్న నకిలీ వైద్యులపై మెడికల్ కౌన్సిలింగ్ సహించదని డాక్టర్ శ్రీనివాస్ యాగ్గన్న తెలిపారు. నకిలీ వైద్యులపై బిఎన్ఎస్ సెక్షన్ 318 చీటింగ్ కేసు నమోదు చేయనున్నట్లు తెలిపారు.

## ప్రభుత్వ కళాశాలలో నాణ్యమైన విద్య

- వేగవంతంగా కొనసాగుతున్న అడ్మిషన్ల ప్రక్రియ



మన ప్రగతి న్యూస్ వనపర్తి/ఆత్మకూర్

వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం ఆరేపల్లి గ్రామంలో తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఆదేశాల మేరకు వనపర్తి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఏ.అంజయ్య ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భాగ్య వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని గ్రామంలో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో, గ్రామంలో ఇంటింటా అడ్మిషన్ల ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోడితోపాటు ఉచిత విద్య స్కాలర్షిప్ పుస్తకాలు ఇతర సౌకర్యాలు పొందవచ్చని కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు ఏ కురుమూర్తి ఎకనామిక్స్ అధ్యాపకులు లలిత పొలిటికల్ సైన్స్ అధ్యాపకులు వీణ లు ఇంటింటా ప్రచారం చేసి అడ్మిషన్ల ప్రక్రియను నిర్వహించారు. ప్రభుత్వ కళాశాలలోనే మెరుగైన సౌకర్యాలు ఉన్నాయని ప్రభుత్వ కళాశాలలో విద్యను అభ్యసిస్తే ప్రభుత్వ ఉద్యోగాలు చాలా రకాల ఉపయోగాలు ఉన్నాయని పలు సూచనలు, సలహాలను విద్యార్థులకు వారు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బోనాల చెక్కుల నేడు పంపిణీ

- ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

ఉప్పల్ నియోజకవర్గంలో బోనాలను పురస్కరించుకొని బుధవారం చెక్కుల పంపిణీ చేయనున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ఛార్జీ మందుముల పరమేశ్వర్‌రెడ్డి తెలిపారు. ఉదయం 11గంటలకు జరిగే చెక్కుల పంపిణీకి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ హాజరుకానున్నట్టుగా ఒక ప్రకటన లో చెప్పారు. ఎన్.జి.ఆర్.ఐ అభయాంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో జరిగే చెక్కుల పంపిణీకి ఆయా ఆలయాల నిర్వాహకులు రావాల్సిందిగా కోరారు. ఆలయ కమిటీల ప్రతినిధులు విచ్చేసి చెక్కులను పొందాల్సిందిగా సూచించారు.

## ఏన్కూర్‌లో ఘనంగా వైఎస్సార్ జయంతి



మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:

మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతిని మంగళవారం ఏన్కూర్‌లో ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రధాన కేంద్రంలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, నాయకులు లాలూ నాయక్,మేడ ధర్మారావు, లచ్చి రామ్ నాయక్, భూక్య చందులాల్ నాయక్, వాసిరెడ్డి నాగేశ్వరరావు, చందమామ నరసింహారావు, వర శంకర్ ప్రసాద్, చిన్న స్వామి, రవి, నరసింహ రావు తదితరులు పాల్గొన్నారు.పార్టీ నాయకులు మాట్లాడుతూ వైఎస్సార్ పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో కొత్త దిశగా ప్రయాణించిందని, ఆయన ప్రజాప్రతినిధులకు ఆదర్శంగా నిలిచారని అన్నారు.

## కార్యకర్తని పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి



మన ప్రగతి న్యూస్ వనపర్తి/ఆత్మకూర్

వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలోని ఏడో వార్డు కు చెందిన బిజెపి కార్యకర్త వడ్డే ఆంజనేయులు కొద్ది రోజుల క్రితం మేస్త్రి పని చేస్తూ ప్రమాదవశాత్తు బిల్డింగ్ నుంచి కింద పడిపోయి తన రెండు కాళ్ళకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి మంగళవారం రోజు వడ్డే ఆంజనేయులు పరామర్శించి మనోధైర్యాన్ని ఇచ్చి వైద్య ఖర్చులు నిమిత్తం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వీరి వెంట ఆత్మకూరు మండల అధ్యక్షులు అశోక్ భూపాల్ యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎద్దుల ఎల్లన్న, ఉపాధ్యక్షులు పోలేల రాజు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు తమ్మలి విజయ్, సురేష్, తదితరులు పాల్గొన్నారు

# ఓపెన్ టెన్త్ ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లు చివరి తేదీ రెండు రోజులే

- లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్



మన ప్రగతి న్యూస్ సూర్యాపేట /కోదాడ జిల్లా ప్రతినిధి

ఓపెన్ టెన్త్ ,ఓపెన్ ఇంటర్ అడ్మిషన్లకు జరుగుచున్నవి అని,మిగిలింది రెండు రోజులే టైం ఉందని అనంతుల సతీష్ తెలియజేశారు. లక్ష్య డిస్టెన్స్ అకాడమీ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ రెండు రోజులే ఉందని ఒకే సంవత్సరంలో ఇంటర్ పూర్తి చేసుకునే అవకాశం అడ్మిషన్లకు చివరి తేదీ జులై 11 తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఓపెన్ టెన్త్ ఇంటర్ అడ్మిషన్లు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా జులై 11 వరకు మాత్రమే ఉన్నదని ఇంకా కేవలం రెండు రోజులు మాత్రమే మిగిలి ఉన్నదని లక్ష్య డిస్టెన్స్ ఎడ్యుకేషన్ అకాడమీ కోఆర్డినేటర్ అనంతుల సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9542107771 , 7981528312.చదువు మధ్యలో మానేసిన పదవ తరగతి పూర్తి చేసుకునే అవకాశం కలదు ఎలాంటి విద్యార్హత లేకున్న పది రాసుకునే అవకాశం కలదు ,పది పాస్ అయిన వాళ్లు ఇంటర్ ఒక్క సంవత్సరంలో పూర్తి చేసుకునే అవకాశం ఉన్నదని చెప్పారు ఈ అవకాశం మళ్లీ రాదని వెంటనే అడ్మిషన్ తీసుకోవాలని కోరారు ఇంటర్లో గ్రూపులు ఎంపీసీ బైపిసి హెచి సిఇసి సైన్స్ మరియు ఆర్ట్ ఇంగ్లీషు మరియు తెలుగు మీడియాలలో అడ్మిషన్లు పొందవచ్చు అని పదవ తరగతికి రాయడం చదవడం వచ్చి 14 సంవత్సరాలు నిండిన పదో తరగతి పూర్తి చేసే అవకాశం కలదు అని అన్నారు పది పాస్ అయిన వారు ఇంటర్ కేవలం ఒకే సంవత్సరం పూర్తి చేసుకున్న అవకాశం కలదు అని అడ్మిషన్లకు మరిన్ని వివరాలకి లక్ష్య డిస్టెన్స్ అకాడమీ బ్రిలియంట్ స్కూల్ పక్కన నయా నగర్ కోదాడ

# కాలభైరవ స్వామిని ప్రత్యేక పూజలు చేసిన మాజీ జెడ్పిటిసి పరిగెల రాజేశ్వర్ రావు



మన ప్రగతి న్యూస్/ ఎల్లారెడ్డి

రామారెడ్డి మండలం ఇసన్నపల్లి రామారెడ్డి గ్రామాల మధ్య గల కాలభైరవ స్వామి ఆలయంలో ఉమ్మడి సదాశినగర్ మండల మాజీ జెడ్పిటిసి పడిగెల రాజేశ్వరరావు ప్రత్యేక పూజలు చేశారు. మంగళవారం ఆలయానికి పలువురు నాయకులతో వచ్చిన ఆయన స్వామివారి సన్నిధిలో పూజలు చేసి వేద పండితులతో ఆశీర్వచనం పొందారు ఆయన వెంట ప్రముఖ పారిశ్రామికవేత్త రామ్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకుడు నరసింహారెడ్డి బి ఆర్ఎస్ సీనియర్ నాయకుడు జంగం లింగం తో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికులతో కలిసి సహాంపక్తి భోజనం చేసిన డాక్టర్ మట్టా రాగమయి..

- రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్...



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ లో మాజీ ముఖ్య మంత్రి, దివంగత నేత, స్వర్గీయ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్బంగా సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమాని కమల్ పాషా ఆధ్వర్యంలో సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమం లో పాల్గోని, మున్సిపల్ పారిశుధ్య కార్మికులతో కలిసి భోజనం చేసిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. పారిశుధ్య కార్మికులతో కాసేపు సరదాగా వారితో గడుపుతూ, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.పారిశుధ్య కార్మికులు రోజు చేసే శ్రమ వల్లనే మనం అందరం ఈ మున్సిపల్ పట్టణం లో ఆరోగ్యం గా, పరిశుభ్రం గా ఉండగలుగుతున్నాము అని తెలిపారు.మనం ఎవ్వరం నిద్ర లేవక ముందే పారిశుధ్య కార్మికులు తెల్లవారుజాము నుండే వారి పనులు మొదలు పెడతారు అని తెలిపారు వారి జీతబత్యాలు పెరిగే విధంగా తగు ప్రణాళిక లు, చర్యలు తీసుకుంటాము అని కార్మికులకు భరోసా అందించారు. సత్తుపల్లి మున్సిపల్ ఉద్యోగుల, కార్మికుల కష్ట, సుఖాల్లో తోడుగా ఉంటాము అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఉద్యోగులకు, కార్మికుల కు అండగా తోడుగా ఉంటాము అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మాజీ వైస్ చైర్మన్ సుజాల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మున్సిపల్ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# పిట్లంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

పిట్లం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగా హనుమాన్లు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ ప్రచార కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు, రైతు నాయకులు ఏనుగండ్ల శ్రీనివాస్ రెడ్డి, బీసీ నాయకులు లోక సంతోష్, మైనార్టీ నాయకులు సలీం, షకీల్, సాజిత్, నజీర్, ఇమ్రాన్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

# బి.ఎన్. తండాలో ఘనంగా సీత్లా పండగ



మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:

మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండాలో మంగళవారం గిరిజన సంప్రదాయ పండుగ అయిన సీత్లా పండగను బంజారాలు ఘనంగా జరిపారు. తమ ఆరాధ్య దైవమైన సీత్లా భవానీకి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో బోనాలు ఎత్తుకుని ఊరేగింపుగా దేవతా స్థలానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలు వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటలు బాగా పండాలని, పశు సంపద అభివృద్ధి చెందాలని సీత్లా భవానిని ప్రార్థించారు. అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.పండుగ సందర్భంగా బంజారాల సాంప్రదాయ నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారులు, యువత, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం వల్ల పండుగ ప్రాంతం ఉత్సాహవంతంగా మారింది.

# గుంతల మయమైన రోడ్లను పునరుద్ధరించి ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి




మన ప్రగతి న్యూస్/రామన్నపేట:

మండల వ్యాప్తంగా అస్తవ్యస్తంగా మారి నరక కూపాలుగా మారుతున్న రోడ్లను వెంటనే ఆర్ అండ్ బి అధికారులు పర్యవేక్షించి మరమ్మత్తులు చేయాలని, అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను పునరుద్ధరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జెల్లెల పెంటయ్య డిమాండ్ చేశారు. స్థానిక సిపిఎం మండల కార్యాలయంలో కూరేళ్ళ నరసింహ చారి అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మండల వ్యాప్తంగా గత సంవత్సరం కురిసిన వర్షాలకు రోడ్లు ధ్వంసమై గుంతలమయంగా మారి ప్రయాణికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.వెంటనే అంతర్గత రోడ్ల సమస్యలు పరిష్కారం చేసి బస్సులు పునరుద్ధరించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బల్గూరి అంజయ్య, బోయిని ఆనంద్, కల్లూరి నాగేష్, మండల కమిటీ సభ్యులు గన్నబోయిన విజయభాస్కర్, గొరిగెసోములు, బావండ్ల పల్లి బాలరాజు,నాగటి ఉపేందర్,గాదె నరేందర్,ఎండి రషీద్,వేముల సైదులు, తొలుపునూరి శ్రీనివాస్,మేడి గణేష్, ఆవనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సును డి కొట్టిన కారు



మన ప్రగతి న్యూస్/టేక్మాల్

మెదక్ జిల్లా టేక్మాల్ మండలం బొడ్మాట్ పల్లి జాతీయ రహదారి 161 పై జంక్షన్ వద్ద ఆర్టీసీ బస్సును కారు ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది నారాయణఖేడ్ డిపోకు చెందిన బస్సు సంగారెడ్డి వైపు నుండి నారాయణఖేడ్ వెళ్తున్న బస్సు బొడ్మట్ పల్లి జంక్షన్ వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో కామారెడ్డి నుండి హైదరాబాద్ వెళుతున్న కారు ఒకదానికి ఒకటి ఢీకొనడంతో ప్రమాదం చోటుచేసుకుంది.ఈ ప్రమాదంలో కారు ముందు భాగం పూర్తిగా ధ్వంసం కాగా అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు తృటిలో పెను ప్రమాదం నుండి బయటపడ్డారు.బొడ్మాట్ పల్లి మెదక్ రూట్ లో ప్రధాన స్టేజి కావడంతో నిత్యం వేలాదిమంది వాహనాలు బస్సులు రాకపోకలు కొనసాగిస్తున్న జంక్షన్ వద్ద హైవే అధికారులు ఎటువంటి సిగ్నల్ లైటింగ్ ఏర్పాటు చేయకపోవడం బ్రేకర్లు లేకపోవడంతో కొత్తగా వస్తున్న వాహనదారులకు ఎటువంటి అవగాహన లేకపోవడంతో వరుస ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి ఇకనైనా హైవే అధికారులు జంక్షన్ వద్ద లైటింగ్ సిగ్నల్ తో పాటు బ్రేకర్లు ఏర్పాటు చేయాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

భువనగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు.మంగళవారం రోజున పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాగంగా పిసిసి డెలిగేట్ సభ్యులు తంగళ్ళపల్లి రవికుమార్ మరియు గ్రంథాల జిల్లా చైర్మన్ అవేస్ చిస్తీ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారని నిరుపేదలకు రైతులకు అండదండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను అందించారని,ఆరోగ్యశ్రీ గాని,ఫీజు రీయంబర్స్మెంట్ గాని,విద్యార్థులకు స్కాలర్షిప్ లు గాని,మహిళలకు పావుల వడ్డీకి రుణాలు గాని,108 అంబులెన్స్,104 ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే గొప్ప నాయకుడిగా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని,ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ మర్చిపోదని,అలాగే మనమందరము వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధించడానికి కృషి చేస్తామని రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్,మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేష్,బర్రె జహంగీర్,నాయకులు కుక్కదూగు సోమయ్య,ఎండి మజహర్,పిట్టల బాలరాజ్,ఈరపాక నరసింహ,ఎండి సలావుద్దీన్,గుర్రాల శ్రీనివాస్,ఎండి లయిక్ అహ్మద్,కైరంకొండ వెంకటేష్,బోనగిరి రమణ,పెంట ప్రవీణ్,నరాల జంగయ్య,గ్యాస్ చిన్న,తాడూరి నరసింహ,ఎండి హమీద్,ఎండి జలీల్,ఉపేందర్,రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ద

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ల అందజేత



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

పిట్లం మండల కేంద్రంలోని హరిజనవాడలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగా హనుమాన్లు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అండగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ అధ్యక్షులు బొడ్ల రాజు, ఏఎంసి డైరెక్టర్ సంజీవ్, బీసీ నాయకులు సంతోష్,పంచాయతీ రాజ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# తాళ్లూరి నవీన్ ని పరామర్శించిన వైరా ఎమ్మెల్యే



మన ప్రగతి న్యూస్/ఏన్కూర్:

కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు తాళ్లూరి నవీన్ తండ్రి తాళ్లూరి కృష్ణమూర్తి ఇటీవల జరిగిన ప్రమాదంలో దురదృష్టవశాత్తు మృతి చెందిన వార్త తెలిసి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం లచ్చగూడెం గ్రామానికి వెళ్లి కృష్ణమూర్తి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం నవీన్ ని పరామర్శించి ,ఈ క్లిష్ట సమయంలో మీకు నేను అన్ని విధాలుగా అండగా ఉంటాను. ధైర్యంగా ఉండాలి అని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏన్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, కారేపల్లి మండల మహిళా నాయకురాలు పగడాల మంజుల, మాజీ ఎంపీటీసీలు లచ్చి రాం నాయక్, మెడ ధర్మారావు, మొగిలి నాగరాజు, నల్లమల శివకుమార్, సాయి, నరేష్, శ్రీరామగిరి గ్రామపంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నాటిన మొక్కలను సంరక్షించాలి

- లింగపేట్? మండల కాంగ్రెస్? పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్?



మన ప్రగతి న్యూస్/ఎల్లారెడ్డి

లింగంపేట్? మండల కేంద్రంలోని గల కేజీబీవీ హాస్టల్?లో తెలంగాణ వన మహోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అడవులను పెంచేందుకు ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. ప్రభుత్వ లక్ష్యం ప్రకారం అధికారులు మొక్కలు నాటడంతో పాటు ఆ మొక్కలను సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్?, ఎంపీఓ మలహరి, గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రావణ్? కుమార్?, నాయకులు బైరయ్య, రాజు, నగేష్?, గుండ బాల కిషణ్?, అశోక్?, కౌడ రవి, హాస్టల్? విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్



మన ప్రతి న్యూస్/ ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ముదిరాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన బోనాల పండుగ వేడుకల్లో మంగళవారం పిఏసిఎస్ వైస్ చైర్మన్ ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు. ముదిరాజు సభ్యులతో కలిసి బురుజు మైసమ్మను దర్శించుకున్నారు. అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పిల్ల జెల్ల చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఆయన వెంట ముదిరాజ్ కులస్తులు సంగయ్య, భూమయ్య, బాలేష్, కిష్టయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జారే జన్మదిన వేడుకల్లో మొక్కలు నాటిన కాంగ్రెస్ నాయకులు రాజేష్



మన ప్రగతి న్యూస్/ ములకలపల్లి

అశ్వారాపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ జన్మదిన సందర్భంగా దమ్మపేట మండలం గండుగులపల్లి వారి స్వగ్రామంలో జన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించిన కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ అనంతరం జగన్నాధపురం ప్రాథమిక పాఠశాలలో హెచ్ రామ్ వసంత మరియు ఉపాధ్యాయుల తో కలిసి ఆయన జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ప్రజాసేవలో పునరింకతమయ్యేలా భవిష్యత్తులో మరిన్ని పదవులు అధిరోహించేలా భగవంతుడు శక్తి సామర్థ్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు కార్యక్రమంలో ములకలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ నాయకుడు వెల్కమ్ వెంకటేష్ ఎన్ ఎస్ యు ఐ ములకలపల్లి మండల అధ్యక్షుడు గుంటూరు సాయిరాం పాల్గొన్నారు

## పప్పు దినుసుల వల్ల అనేక లాభాలు ఏడీఏ రాంప్రసాద్



మన ప్రగతి న్యూస్/టేక్మాల్

టేక్మాల్ మండలం కేంద్రంలో నివ్యసాయ శాఖ కార్యాలయం లోపప్పు దినుసుల సాగు దిగుబడి పెంచేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు రకాలుగా ప్రోత్సహిస్తున్నారని పెద్దశంకరం పేట ఏడిఏ రాంప్రసాద్ అన్నారు. అందులో భాగంగా ప్రతియేడు లాగానే ఈ సారికూడా అన్నదాతలకు జాతీయ ఆహార భద్రత పథకం కింద ఉచితంగా విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రాంప్రసాద్ మాట్లాడుతూ. కంది 22బ్యాగులు జొన్నలు 9బ్యాగులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో పప్పుదినుసులు, చిరుధాన్యలకు మంచి ధరలు ఉంటన్నాయాన్నారు. పంట మార్పిడితో పండించిన పంటకు మంచి దిగుబడి వస్తున్నారు. పంట మార్పిడితో యూరియా వాడకం తగ్గుతున్నారు. మండల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ మరియు రైతులు పాల్గొన్నారు..

## ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో శిక్షణా తరగతులు



మన ప్రగతి న్యూస్/ధర్మసాగర్:

ధర్మసాగర్, జూలై 8: ఓటర్ల జాబితా నిర్వహణ పై అవగాహన కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ధర్మసాగర్ మండల కేంద్రంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత బాలుర పాఠశాలలో బూత్ స్థాయి అధికారులకు ఒకరోజు శిక్షణాకార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ధర్మసాగరం మండల తాసిల్దార్ గుత్తికొండ సదానందం ఆధ్వర్యంలో నిర్వహించగా శిక్షణా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఘనపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి డి.యస్. వెంకన్న హాజరై, శిక్షణా తరగతులను పరిశీలించారుమాస్టర్ ట్రైనర్స్ బండ రమేష్ మరియు రాజేందర్ లు బూత్ స్థాయి అధికారులకు ఓటర్ జాబితా నవీకరణ, నమోదులో జాగ్రత్తలు, తప్పుడు నమోదుల తొలగింపు, ఓటర్ల వివరాలు నమోదు విధానం వంటి అంశాలపై సవివరంగా శిక్షణ ఇచ్చారు. శిక్షణఅనంతరం ల కోసం ఒక ఆన్‌లైన్ పరీక్ష కూడా నిర్వహించబడింది.ధర్మసాగర్ మండల పరిధిలోని అన్ని బూత్ లెవెల్ అధికారులు ఈ శిక్షణా తరగతుల్లో చురుకుగా పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో సమర్థతతో పనిచేయడానికి ఈశిక్షణ ఎంతో ఉపయోగపడనుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాసిల్దారు సంతోష్, ఆర్ ఐ లు స్పందన, అనిత, వీఆర్ఏలు, అంగన్వాడీ టీచర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలి



మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్ ప్రతినిధి

1968-69 సంవత్సరం లో మోడల్ హైస్కూల్ నందు చదువుకొని వివిధ రంగాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు మంగళవారం రోజు అభిరామేశ్వరావు మోడల్ హైస్కూల్ నందు సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.శేషు అధ్యక్షత వహించగా ఈ సమావేశం లో వివిధ రంగాల్లో స్థిరపడిన ప్రముఖులు పాల్గొనటం జరిగింది. ఈ సందర్భంగా ,ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్, అధ్యక్షులు మురళి రిటైర్డ్ డిఐజీ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించటమే కాకుండా క్రమశిక్షణ గల పౌరులుగా తీర్చిదిద్దటానికి ఉపాధ్యాయులు ఎంతో కృషి చేస్తున్నారని ,2025 వ సంవత్సరంలో పదవతరగతి లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి అందచేసి,దానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు శాలువాలతో సత్కరించి మెమోంటోలను అందచేసి అభినందించారు. అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చదువుకునే విధంగా ప్రతి యొక్క తల్లిదండ్రులు ప్రోత్సాహించాలని ప్రైవేటు పాఠశాలలను ప్రోత్సాహించవద్దని నాణ్యమైన విద్యను, క్రమశిక్షణను అందించటమే కాకుండా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటానికి ఇక్కడ శిక్షణ పొందిన ఉపాధ్యాయ బృందం నిరంతరం కృషి చేస్తున్నారని తల్లితండ్రులు విద్యార్థుల యొక్క హాజరు శాతం ?? ఉండేవిధంగా చూడాలని, క్రమశిక్షణ గల పౌరులుగా ఎదిగేందుకు సహకరించాలని వారి పట్ల జాగ్రత్త వహించాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో ప్రధాన ఉపాధ్యాయులు శేషు తో పాటు ,ఓల్డ్ స్టూడెంట్ అసోసియేషన్, అధ్యక్షులు జీజే మురళి, కెప్టెన్ బుద్ధ,అనంతరాములు, పురుషోత్తం, ఈశ్వరయ్య, రాందాస్ తల్లితండ్రులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్...



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి పట్టణం లో ఉన్న తెలంగాణ మైనారిటీ గురుకుల కళాశాలను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి సందర్శించారు. కళాశాల విద్యార్థులు చదువుకునే తరగతి గదులు, నిద్రించే గదులు, మరుగుదొడ్లు, వంటశాల, తాగునీటి నీటి ప్లాంట్,కళాశాల ఆవరణను ఆయన పరిశీలించారు.పాఠశాల్లో ఎంతమంది విద్యార్థులు చదువుతున్నారు, ఏఏ ప్రాంతాల నుంచి వచ్చి గురుకుల పాఠశాల్లో చదువుకుంటున్నారు, సమయానికి సిలబస్ పూర్తి చేస్తున్నారా అని పాఠశాల ప్రిన్సిపల్ కె.వెంకటరామయ్య ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులను సిలబస్ ఎంతవరకు అయిందని పాఠాలు అర్థమవుతున్నాయా లేదా అని విద్యార్థులను ఆరా తీశారు. పాఠశాలలో ఏ వైనా సమస్యలుంటే పరిశీలించి నివేదిక ఇవ్వాలని వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో పాఠశాల ఆవరణలో నీరు చేరి దోమ లు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేస్తూ ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కె.వెంకటరామయ్య , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ వర్గ పోరుతో గూడూరు లో పోటపోటీగా కార్యకర్తల తరలింపు



మన ప్రగతి న్యూస్/గూడూరు:

గూడూరు మండలంలో కాంగ్రెస్ పార్టీ రెండు వర్గాల పోరుతో సత మాతమవుతున్న కేసముద్రంలో జరిగే బహిరంగ సభతో ఒక్కటిగా కలసి పోకుండా వారం ముందుగానే అటు ఎమ్మెల్యే మురళీ నాయక్ సమావేశం, మరోపక్క ఎంపీ బలరాం నాయక్ వర్గం పోటపోటీగా సమావేశాలు ఏర్పాటు చేసి బహిరంగ సభను సక్సెస్ చేయాలనే ఆలోచనతో గూడూరు మండలం నుండి అత్యధికంగా కార్యకర్తలను తరలించాలనే ఆలోచనతోనే మంగళవారం పోటపోటీగా కార్యకర్తలను తరలించి,ఎవరి ఉనికిని వారు కాపాడుకునే విధంగా టూ విలర్స్,ఆటోలు,టాటా ఏసీ, బస్సులల్లో అనేక రకాలుగా కార్యకర్తలను తరలించి,సభ సక్సెస్ అయ్యే విధంగా కష్టపడి నువ్వా నేనా అన్నట్టుగా మండలంలోని 39గ్రామ పంచాయతీల నుండి కార్యకర్తలను మండల కేంద్రానికి రప్పించుకొని జై, కాంగ్రెస్,జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేసుకుంటూ బయలుదేరినారు.రెండు వర్గాల నాయకులు కష్టపడి అధిక సంఖ్యలో తరలించి వారి ఉనికిని కాపాడుకున్నారు.గూడూరు మండలంలో ఎంపీ బలరాం నాయక్ వర్గం నుండి అత్యధికంగా కార్యకర్తలను తరలించినట్లు మండల ప్రజలు చర్చిచుకుంటున్నారు.

## సెంటర్ లైటింగ్ డ్రైనేజీ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు



మన ప్రగతి న్యూస్/ పిట్లం :

బిచ్కుంద మండల కేంద్రంలోని సెంటర్ లైటింగ్, డ్రైనేజ్ పనులను మంగళవారం జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్కు సూచించారు. అనంతరం ప్రభుత్వ దావకాన ఆకస్మిక తనిఖీ చేశారు.రోగులకు అందుతున్న వైద్యం, దావకాన సమస్యల గురించి వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలం సందర్భంగా సీజనల్ వ్యాధులు, వైరల్ ఫీవర్స్ వచ్చే అవకాశం ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని, ప్రజలకు అందుబాటులో ఉండి వైద్యం అందించాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.కావాల్సిన పరికరాలు,మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీఎం శ్రీమోడల్ స్కూల్ లో ఉచిత వైద్య శిబిరం



మన ప్రగతి న్యూస్/ సంగెం

సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో తెలంగాణ మోడల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని బాల బాలికలకు రక్త పరీక్షలు నిర్వహించి రక్తహీనత కలిగిన బాల బాలికలను గుర్తించి ఐరన్ పోలిక్ యాసిడ్ మాత్రలు పంపిణీ చేసి పోషకాహార లోపం ఉన్న ఉన్నవారికి ఆహారపు అలవాట్ల గురించి సూచనలు చేయడం జరిగింది. కార్యక్రమంలో వర్ధన్నపేట డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ కొమురయ్య మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబల అవకాశం ఉన్నందున విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి. అంటువ్యాధుల బారిన పడకుండా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువు పట్ల మరియు వ్యక్తిగత అలాగే మనము ఉండే,పరిసరాల పరిశుభ్రత పట్ల అవగాహన పెంచుకొని విద్యావంతులు మరియు ఆరోగ్యవంతులుగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ , ప్రసన్న ఉపాధ్యాయ బృందమంతా కలిసి.గవిచర్ల పల్లె దవఖాన వైద్యులు డాక్టర్ శివకుమార్, హెచ్ఈఓ సత్యరాజ్, సూపర్వైజర్ ఫ్రాంచిసమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్, ఏఎన్ఏం సుధా, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## సింగరేణి మనుగడ కోసం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- జేఏసీ నాయకుల పిలుపు
- జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లో గెట్ మీటింగ్..



మన ప్రగతి న్యూస్ / సత్తుపల్లి ఆర్సీ.

కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జులై 9 న జరిగే సమ్మె ను జయప్రదం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సత్తుపల్లి జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి లలో జరిగిన సమావేశంలో ఏఐటీయూసీ , ఐఎన్టియూసి , సిఐటియు , టిబిజికెఎస్ నాయకులు హాజరైయ్యారు. జే.వి.ఆర్ ఓసి , కిష్టారం ఓసి , జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియూసి పిట్ కార్యదర్శిలు రామారావు , బాలాజీ , నాగేశ్వరరావు ల అధ్యక్షతన జరిగిన జేఏసీ మీటింగ్ లో ఐఎన్టీయూసీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ , ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ , బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఏఐటియుసి , సెంట్రల్ కమిటీ మెంబర్ జి. వీరస్వామి , బ్రాంచ్ కార్యదర్శి మల్లికార్జున్ , సముద్రాల సుధాకర్ , సిఐటియు బ్రాంచ్ కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్ , నరసింహారావు , టీబీజీకేఎస్ మాదాసి ఈశ్వర్ , అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కొత్త లేబర్ కోడ్స్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేసారు. 44 కోడ్స్ లను 4 కోడ్స్ కుదించి , విభజించి , కేంద్రంలోని మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చాక కొత్త లేబర్ కోడ్ లను అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను హరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని , దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్మికుల భవిష్యత్తు , వారి పిల్లల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని , సింగరేణి సంస్థను కాపాడుకుంటూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నల్ల చట్టాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు రాష్ట్ర , ప్రాంతీయ కార్మిక సంఘాలు కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఈ సమ్మె ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఐఎన్టీయూసీ , ఏఐటీయూసీ , సిఐటియు , టీబీజీకేఎస్ , ఐఎఫ్టియు నాయకులు , కార్యకర్తలు , ఉద్యోగులు పాల్గొన్నారు.

మన ప్రగతి

బుధవారం 09 జూలై 2025

# మొదలవ్వబోతున్న స్థానిక సంస్థల శంఖారావం....






- స్థానిక సంస్థల ముఖ్య కార్యకర్తల సమావేశం....
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఖమ్మం జిల్లా డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్..
- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్.

మన ప్రగతి న్యూస్/ఖమ్మం జిల్లా స్టాపర్:
ఇటీవల కాలంలో హైదరాబాద్ గాంధీభవన్ లో జరిగిన ఏఐసిసి అధ్య క్షులు మల్లికార్జున్ ఖర్గే జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు దిశా నిర్దేశం చేశారు. దాంట్లో ముఖ్య ఉద్దేశం ఏంటంటే ప్రతి జిల్లాలో, ప్రతి నియోజకవర్గంలో, మండల కేంద్రాలలో మొత్తం పార్టీ క్యాడర్ ను పిలిచి త్వరలో జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సమీక్ష సమావేశాలు నిర్వహించాలని ఆదేశాల మేరకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్. జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో, మండల కేంద్రాలలో స్థానిక ఎన్నికలలో పార్టీ బలోపేతానికి చైతన్య యాత్రలో భాగంగా పురపాలక పరిధిలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు మంగళవారం మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ పంచాయతీల నాయకులు, కార్యకర్తల తో స్థానిక సంస్థల ఎన్నికల సమీక్ష సమావేశాలు నిర్వహించిన సత్తుపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మట్టా రాగ మయి దయానంద్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ.. బి ఆర్ యస్ ప్రభుత్వంలో ఏ పథకాలు పేదలకు లబ్ధి చేకూరే విధంగా ఉన్నాయని ఆమె ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందరమ్మ ఇల్లు ప్రతి గ్రామంలో కనీసం ఒక ఇల్లు అయిన ఇచ్చాక స్థానిక ఎన్నికలకు వెళతా అన్నట్టు, ఇప్పుడు ప్రతి గ్రామ పంచాయతీకీ సుమారుగా పది ఇల్లు ఇచ్చాము. రైతు భరోసా ఇచ్చాము, రైతు ఋణ మాపి చేసాము, ఉచిత కరెంట్, మహిళలకు ఫ్రీ బస్సు, గ్యాస్ సబ్సిడీ కావున స్థానిక ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ తరుపున నిలబడిన అభ్యర్థులను గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త పని చెయ్యాలని తెలిపారు. జిల్లా డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రభుత్వం పైన బి ఆర్ యస్ చౌకబారు మాటలు మాట్లాడుతు న్నారని, రాష్ట్రాన్ని అప్పులు ఊబిలోకి దింపిందని ఇప్పుడు కెటిఆర్ అవాక్కు, చావక్కు మాటలు మాట్లాడుతున్నారని ఏద్దేవా చేసారు. స్థానిక సంస్థల ఎన్నికల లో మండల, గ్రామ, ఇందరమ్మ ఇళ్ల కమిటీ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పార్టీ గెలుపు కు ప్రతి ఒక్క మండల, గ్రామ నాయకులు కృషి చెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం కాంగ్రెస్ నాయకులు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల యూత్ కాంగ్రెస్ అధ్య క్షులు ఆళ్లకుంట నరసింహారావు, శ్రీ సంతాన వేణుగోపాల ఆలయ కమిటీ చైర్మన్ ధారా రంగా (కాంగ్రెస్ రంగా), పోట్రు అర్జున్ రావు, అంకిరెడ్డి సత్య నారాయణ రెడ్డి,కొండపల్లి శ్రీమన్నా రాయణ, బాగం ప్రభాకర్ చౌదరి, చెన్నూరు కే.వి.ర్, పెద్దబోయిన శ్రీనివాస రావు, లక్కినేని కృష్ణ, ఏనుగు సత్యం బాబు, తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, కీసర మోహన్ రెడ్డి, బత్తుల రాము, హనీమి రెడ్డి,దేవరపల్లి వెంకటేశ్వర రావు, జిల్లెల్ల కృష్ణా రెడ్డి, లింగనబోయిన పుల్లారావు, ఇందిరమ్మ కమిటీ మెంబర్ ఖమ్మంపాటి శ్రీనివాసరావు, పొన్నూరు వెంకటేశ్వర్లు, శివకుమార్ నాయక్, మట్టా రామకృష్ణ, వేము దినాకర్, మండలం, గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇటిక్యాల ఎమ్మార్వో ఆఫీస్ లో రేషన్ కార్డులో పేర్లు తొలగింపు విషయంలో నిర్లక్ష్యం

మనప్రగతి న్యూస్/ జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి:
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఇటిక్యాల మండల రెవెన్యూ ఆఫీసులో రేషన్ కార్డు దారులకు తప్పని తిప్పలు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులు లేని వారికి రేషన్ కార్డులో ఎక్కువ కుటుంబ సభ్యులు వారి యొక్క పేర్లు తొలగించుకొని కొత్తవిగా పెట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతిస్తే. పాత రేషన్ కార్డులో పేర్లు తొలగించుకోవడానికి అప్లికేషన్ చేసి మండల ఆఫీసులో అధికారులకు ఇచ్చి వస్తే నెలలు గడుస్తున్న కూడా పేర్లు తొలగించని అధికారులు. రేషన్ కార్డు ఒకటే కాదు ఫ్యామిలీ సర్టిఫికెట్ విషయంలో గాని క్యాస్ట్, ఇన్కమ్,విషయంలో గానీ అప్లికేషన్ చేసి ఇచ్చోచ్చిన తర్వాత కొందరు అధికారులకు ఫోన్ చేసి మా పేర్లు తొలగించారా అని అడుగుదామంటే ఫోన్లు ఎత్తడం లేదు,మేం పెట్టిన అప్లికేషన్ పని అయిందా అని అడుగుదామంటే ఫోన్లు ఎన్నిసార్లు చేసినా ఎత్తడం లేదు,ఒక్కొక సమయంలో ఎమ్మార్వో,ఆర్ఐలు ఫోన్ ఎత్తుతారు ఒకవేళ వారు ఎత్తకున్న తర్వాత కైనా తిరిగి ఫోన్ చేస్తారు,కానీ కింది అధికారులు ఎందుకు ఫోన్ ఎత్తడం లేదు పై అధికారులు కిందిస్థాయి అధికారులకు ఈ పని చేయండి అని చెప్పితే కూడా చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కిందిస్థాయి అధికారులు.కిందిస్థాయి అధికారులు ఫోన్ ఎత్తకపోవడంతో అప్లికేషన్ పెట్టిన వ్యక్తులు ఏమి చేయలేక మళ్ళీ వాళ్ళ పొలం పనులు విడిచిపెట్టి ఆఫీసు చుట్టూ తిరగడం జరుగుతుంది. మా పని ఎందుకు అయి లేదు సార్,మేడమ్,అని అడుగుతే కాలేదు అని నిర్లక్ష్యమైన సమాధానం చెబుతారు ఇదే మాట మేము ఫోన్ చేసినప్పుడు చెప్తే మేము ఇంత దూరం వచ్చే వారమే కాదు కదా అని అంటే రావాలి ఎవరి కోసం వస్తారు మా కోసం వస్తారా? మీకోసమే కదా రావాలి అని అంటారు. ఒకవేళ మేము అక్కడే ఉండి అప్లికేషన్ పట్టుకొని నిలబడితే మీరు వెళ్లిపోండి ఇక్కడ ఉండదండి అయిపోయినాక మేమే చెప్తాము అని అంటారు. నిర్లక్ష్యమైనటువంటి సమాధానాలు కిందిస్థాయి అధికారులు చెబుతున్నారు కాబట్టి కిందిస్థాయి అధికారులపై కలెక్టర్,ఎమ్మార్వో చర్యలు తీసుకొని ప్రజలకు సరైనటువంటి సమయంలో పనిచేయాలని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన చెందుతూ కోరుతున్నారు.

## కీ "శే "లు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొన్న మట్టా రాగమయి దయానంద్...

- రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్..



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.
సత్తుపల్లి పట్టణం మెయిన్ రోడ్ దివంగత నేత, అపర భగీరథుడు, మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఆ మహానియుడి విగ్రహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ఈ కార్యక్రమం లో ఎ ఎం సి దోమ ఆనంద్ బాబు, కమల్ ఫాషా, పింగళి సామియేలు, శ్రీనివాస్,సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు, మహిళా,యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిన విద్యార్థిని

- ఎంఎస్సి జియాలజి విభాగంలో గోల్డ్ మెడల్ సాధించిన శ్వేత



మనప్రగతి న్యూస్ /నెక్కొండ:
నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామానికి చెందిన పొనుగోటి యాదగిరి, ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ వారి పిల్లలను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివించారు. వారి కూతురు పొనుగోటి శ్వేత కాకతీయ యూనివర్సిటీలో ఎంఎస్సీ జియాలజీ విభాగంలో, యూనివర్సిటీ మొదటి ర్యాంకు సాధించడంతో శ్వేతకు గోల్డ్ మెడల్ అందించడం జరిగింది.శ్వేత తన శ్రమకతగ్గా ప్రతిఫలం లభించిందని హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ప్రభుత్వాలు విద్య,వైద్యం ఉచితంగా అందిస్తున్నప్పటికీ వాటిని అందరూ పూర్తిగా వినియోగించుకోకపోవడం బాధాకరమణి, ఒక దేశం లేదా రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ముఖ్యంగా విద్య, వైద్యం ముఖ్యమని,అవి మనకు ప్రభుత్వాలు అందిస్తున్నప్పటికీ వాటిని పూర్తిస్థాయిలో వినియోగించుకోకుండా, నేటి సమాజం ప్రైవేట్ పాఠశాలలను, ప్రైవేట్ హాస్పిటల్లను ప్రోత్సహించడం జరుగుతుంది. ప్రైవేటు పాఠశాలలో లక్షల ఫీజులు ఖర్చుపెట్టి విద్యార్థులను చదివించే బదులుగా ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తే వారి ప్రతిభను కనపరిచే విధంగా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దుతారని,విద్యను కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే విజయాన్ని సాధించ వచ్చు. ప్రభుత్వ పాఠశాలలను మనందరం సద్వినియోగం చేసుకుంటే పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయవచ్చని శ్వేత తెలియజేశారు.

## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘన నివాళులు



మన ప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి
యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్: -ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా బీబీనగర్ మండలం గూడూరు టోల్గేట్ వద్ద గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్,జిల్లా కాంగ్రెస్ నాయకులు పోట్టోల శ్యామ్ గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ గౌడ్,బీబీనగర్ మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,పంజాల వెంకటేష్ గౌడ్,సీనియర్ నాయకులు బండారు ఆగమయ్య గౌడ్,గడ్డం బాల్ రెడ్డి,గూడూరు నిఖిల్ రెడ్డి,పంజాల పెంటయ్య గౌడ్,దండెం ప్రభాకర్,నారగోని మహేష్,పంజాల శ్రీనివాస్ గౌడ్,అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బద్దం వాసుదేవ రెడ్డి,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలను నిఖిల్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు పోట్ట శరత్,రంగోల్ల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఛత్రపతి మహారాజ్ సేవా సంఘం కృషి

- 52 మందికి దిగ్విజయంగా కంటి ఆపరేషన్లు
- నిర్వాహకులను అభినందించిన 3టౌన్ సీఐ శివ ప్రసాద్






మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :
కొత్తగూడెం నిరుపేదల కోసం హైదరాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 52 మందిని హైదరాబాద్ కు తరలించి కంటి ఆపరేషన్లు చేయించడం అభినందనీయమని 3 టౌన్ సీఐ శివప్రసాద్ ఛత్రపతి శివాజీ మహారాజ్ సేవా సంఘం నిర్వాహకులకు ప్రశంసలు తెలిపారు. జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 52 మందికి కంటి ఆపరేషన్ అవసరమని గుర్తించి వారికి హైదరాబాద్ లో కంటి ఆపరేషన్ లు నిర్వహించారు. వారికి సీఐ శివప్రసాద్ చేతుల మీదుగా పళ్ళు ఫలహారాలు అందించి కొద్ది రోజుల పాటు జాగ్రత్తగా ఉండాలని సూచిం చారు. ఇలాంటి క్యాంపులు మరిన్ని నిర్వహించాలని సీఐ ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్య క్రమంలో ఛత్రపతి శివాజీ మహా రాజ్ సేవ సంఘం రేఖ రాజశేఖర్, పెద్దిరెడ్డి గోపి, గునిగంటి చందర్, నమ్మి జగదీష్,ఏమునూరి శివ,సుంకు కనకరాజు, తెలంగాణ సురేష్, అత్తులూరి అరుణ్, వన మాల సుదర్శన్, నారాయణ సింగ్ ఠాకూర్ , దామర్ల కరుణాకర్, ఈర్ల శ్యామ్,ఉరుగొండ కిషోర్, కుసుమ నవీన్, కపిల్ రాజు,దారా రమేష్ ,కనకం నవీన్,అడపా నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

- కొత్తగూడెం ఏరియా విధులకు హాజరుకండి - లక్ష్యసాధనలో సహకరించండి




మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మంగళవారం నాడు జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమ ములో నేడు బుధవారం తల పెట్టిన ఒక రోజు దేశ వ్యాప్త సమ్మె కు సంబందించి నిర్వహించిన సమీక్షాలో బాగంగా కొత్తగూడెం ఏరియాలో పనిచేస్తున్న సింగరేణి మరియు కాంట్రాక్ట్ ఉద్యోగులకు కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు సమ్మెలో పాల్గొనద్దని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ కొన్ని కార్మిక సంఘాలు వివిధ డిమాండ్లతో దేశవ్యాప్త సమ్మె ఈరోజు బుధవారం నాడు నిర్వహిస్తు న్నారు. అందులో భాగంగా మన సింగరేణిలో కూడా ఒకరోజు సమ్మెకు పిలుపినిచ్చిన నేపధ్యములో గమనించవలసిన విషయం ఏమిటంటే ఈ సమ్మె డిమాండ్లలో అత్యధికం సింగరేణి కార్మికులకు సంబంధించినవి కావు, సింగరేణి యాజమాన్యం తీర్చగలనవి కూడా కావు. సింగరేణి సంస్థ పరిధిలోని సమస్యలు ఏమైనా ఉంటే చర్చల ద్వారా పరిష్కరించుకునే అవకాశం కలదు. అటువంటి అప్పుడు మన కార్మికులు ఈ సమ్మెలో పాల్గొనవలసిన అవసరం లేదు. కాబట్టి ఆలోచించండి. వివిధ కారణాల వలన ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి మరియు ఓవర్ బర్డెన్ తొలగింపులో కొంత వెనకబడి ఉన్నాము. ఈ జులై, ఆగస్టు నెలలో వర్షాల ప్రభావం వల్ల ఓపెన్ కాస్ట్ మైన్ లలో బొగు ఉత్పత్తికి అంతరాయం కలుగుతుందన్న విషయం మీకు తెలిసిందే. ఈ సమయంలో లక్ష్యసాధనకు ప్రతిరోజు సాధించే ఉత్పత్తి ఎంతో తోడ్పడుతుంది. నిరంతరాయంగా విద్యుత్ సరఫరా జరగడానికి బొగ్గు అవసరం కాబట్టి మన ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో కృషి చేస్తూ ఒకరోజు సమ్మెలో పాల్గొనకుండా విధులకు హాజరు కావాలని తెలియజేసారు.

## ఆలయ ఈవో రమాదేవి పై దాడి అమానుషం..

- ఖండించిన ఎమ్మెల్యే డాక్టర్. తెల్లం వెంకట్రావు..



మన ప్రగతి న్యూస్ / ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో :
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మంగళవారం పురుషోత్తపట్నంలో జరి గిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి ఆలయ ఈవో రమాదేవి మీద మరియు అధికారులపై పురుషోత్తపట్నం గ్రామస్తులు చేయి చేసుకోవడంపై భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్. తెల్లం వెంకట్రావు తీవ్రంగా ఖండించారు. అనంతరం చికిత్స కోసం కిమ్స్ ఆసుపత్రిలో జాయిన్ అయిన ఈవో రమాదేవి ని పరామర్శించి, మనో ధైర్యం కల్పించారు. అక్కడ జరిగిన విషయాల ను అడిగి తెలుసుకొని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయ కులు, తదితరులు పాల్గొన్నారు.